www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 29 ఆగస్టు 2023

5

అన్నమయ్య

ఆక్రమణదారుడిని అరెస్టు చేయాలి : సిపిఎం

నిరసన తెలుపుతున్న దళితులు

రాయచోటి టౌన్ : తాగునీటి బోరు ఆక్రమించిన పేద దళిత కుటుంబాలకు తాగునీటిని దూరం చేసిన సుబ్బయ్యపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సుండుపల్లె మండలం, ఓదివీడు గ్రామం మాతమ్మ దళితవాడ ప్రజలు పత్రికల్లో సుబ్బయ్య ఆక్రమించుకున్న ప్రభుత్వ బోరు విడిపించి ఇవ్వాలని, ఆక్రమణ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పేద దళితులకు తాగునీటిని అందించే ప్రభుత్వ బోరును ఆక్రమించుకోవడమేగాక దుర్భాషలాడుతూ మహిళలపై దాడులు చేస్తున్న సుబ్బయ్యపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తాగునీటి సమస్య పరిష్కారం చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. దళితవాడ తాగునీటి సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామాంజులు, రామచంద్ర, మాతమ్మ దళితవాడ ప్రజలు రమణ, ఆనంద, హైమావతి, సుశీల, రమణమ్మ, నారాయణ పాల్గొన్నారు.

30 పడకల ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి

నిరసన తెలుపుతున్న బీడీ కార్మికులు

- కలెక్టరేట్ ఎదుట బీడీ కార్మికుల నిరసనలో సిఐటియు నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి కేంద్రంగా 30 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట బీడీ కార్మికులు సిఐటియు నాయకులతో కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల వైద్యం కోసం ఏర్పాటు చేసిన ఆస్పత్రిలో రెగ్యులర్ వైద్యులు, సిబ్బంది తగినంత లేరని పేర్కొన్నారు. శ్రీకాళహస్తికి చెందిన డిస్పెన్సరీ డాక్టర్ వారంలో కేవలం బుధ, గురు వారాల్లో రెండు రోజులు మాత్రమే ఉంటారని మిగిలిన రోగుల పరిస్థితి ప్రశ్నార్థకంగా ఉంటున్నారు. జిల్లాలో 30 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీడీ కంపెనీల యాజమాన్యాలు డూప్లికేట్ గుర్తింపు కార్డులిచ్చి చేతులు దులుపుకున్నారని వాపోయారు. వెయ్యి బీడీలు చుడితే రూ.200 నుండి రూ.240 వరకు లేదా రూ.260 ఇచ్చి నిలువు దోపిడీ చేస్తున్న యాజమాన్యాల మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐ స్కీమ్ ద్వారా కార్మికుల ఉద్యోగులకు మందులు, సిక్ లీవులు నిరుద్యోగభృతి, పెన్షన్ వంటి తదితర సౌకర్యాల కోసం తమ జీతంలో కొంత నగదును ఎంప్లాయిమెంట్ స్టేట్ ఇన్సూరెన్స్ పేరుతో రిజర్వ్ బ్యాంక్‌లో మొత్తం లక్షా పది వేల కోట్లు జమ చేశారని పేర్కొన్నారు. ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామచంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడా పరిశ్రమలు, మందులు ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా పేద కార్మికులను అరికోరాగా ఉద్యోగ కూడా పూర్తి ప్రయివేటీకరణ చేసే దశలో ఉన్నాయని పేర్కొన్నారు. కార్మికులు ప్రజలతో కలిసి ఇఎస్ఐని బలోపేతం చేసే వరకు ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని పిలుపు నిచ్చారు. లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు మెహతాజ్, ముబీనా, ఖదీరన్, అన్వర్, రమీజా, గంగులమ్మ బైజ్డీ షర్మిలతో పాటు పలువురు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యా దీవెనను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి- రాయచోటి

పేద విద్యార్థులు జగనన్న విద్యాదీవెనను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా నగరి బహిరంగ వేదిక నుంచి 2023 జగనన్న విద్యా దీవెన పథకం సంబంధించి అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని విసి హాలు నుంచి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34,568 మంది విద్యార్థులకు గాను అర్హులైన 31,743 మంది తల్లుల ఖాతాలలో రూ.24.42 కోట్లు జమ చేశారన్నారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదని జగనన్న విద్యాదీవెనను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందాన్నారు. ఈ పథకం కింద ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే అర్హులైన పేద విద్యార్థులు కళాశాలలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తోందన్నారు. క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజుల మొత్తాలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తోంది. కళాశాలలో జవాబుదారీతనం పెరిగేలా, విద్యార్థుల తల్లులకు ప్రశ్నించే హక్కు కల్పిస్తూ, తల్లుల సాధికారతకు పట్టం కడుతూ నేరుగా వారి ఖాతాల్లోనే రాష్ట్ర జమ చేస్తోందన్నారు. అందులో ఎస్‌సి సంక్షేమం కింద 4,771 మంది విద్యార్థులు ఉండగా, 4,428 మంది తల్లి ఖాతాలల్లో రూ.3.22 కోట్లు, ఎస్‌టి సంక్షేమం కింద 1,170 మంది విద్యార్థులు ఉండగా, 1,068 మంది తల్లి ఖాతాలల్లో రూ.85.17 లక్షలు, బిసి సంక్షేమం కింద 13,699 మంది విద్యార్థులు ఉండగా, 12, 308 మంది తల్లి ఖాతాలల్లో రూ.9.39 కోట్లు, ఈబిసి కింద 4,398 మంది విద్యార్థులు ఉండగా, 4,180 మంది తల్లి ఖాతాలల్లో రూ.4.00 కోట్లు, ముస్లిం మైనారిటీ కింద 5,167 మంది విద్యార్థులు ఉండగా, 4,739 మంది తల్లి ఖాతాలల్లో రూ.3.16 కోట్లు, కాపు సంక్షేమం కింద 5,293 మంది విద్యార్థులు ఉండగా, 4,960 మంది తల్లి ఖాతాలల్లో రూ.3.73 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ కింద 70 మంది విద్యార్థులు ఉండగా, 60 మంది తల్లి ఖాతాలల్లో రూ.5.28 లక్షలు జమ చేశారని వివరించారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మెగా చెక్కును విద్యార్థుల తల్లులకు కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారతాధికారి జాకీర్ హుస్సేన్, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, జిల్లా విధమైన సంక్షేమ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ గిరీష

అవార్డు అందుకుంటున్న కరుణాకర్

కరుణాకర్‌కు 'దాసరి' అవార్డు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దర్శక విభాగంలో అనతి కాలంలోనే విశేష ప్రతిభ చాటుతున్న పట్టణానికి చెందిన యువ దర్శకులు డాక్టర్ కరుణాకర్ అరమడకకి అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ దర్శకరత్న దాసరి నారాయణరావు అవార్డును ప్రదానం చేసింది. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డును అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.సరోజనమ్మ, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా కరుణాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ సినీ రంగంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ప్రస్తుతం దర్శకుడుగా రాణిస్తున్నానని, తన ప్రతిభను గుర్తించి దర్శకరత్న దాసరి నారాయణరావు అవార్డును అందజేయడం తన జీవితంలో చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత పట్టుదల, కృషితో పనిచేసి దర్శకుడుగా మరిన్ని విజయవంతమైన చిత్రాలను రూపొందిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తనలోని ప్రతిభని గుర్తించి, అవార్డును అందజేసి ప్రోత్సహించిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు సరోజనమ్మకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దర్శకరత్న దాసరి నారాయణరావు అవార్డును అందుకున్న నేపథ్యంలో పట్టణంలో పలువురు ప్రముఖులు, సినీ ప్రేమికులు కరుణాకర్‌కు శుభాకాంక్షలు తెలిపి, ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

డిగ్రీ మూడేళ్ల విధానాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

డిగ్రీ మూడేళ్ల విధానాన్ని కొనసాగించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నాగేశ్వర డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక విద్యకు పెద్దపీట వేస్తానని చెప్పి అసంబద్ధమైన నిర్ణయాలతో విద్యార్థులను అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 545 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న 2.35 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ముఖ్యమంత్రి బామ్మర్ది ఇసి సురేంద్రారెడ్డిని ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా నియమించి అక్రమంగా వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీలో రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు పట్టణ అధ్యక్షులు సుదర్శన్, నాయకులు జి.హరి, నితిన్, ప్రసాద్, పి.నరసింహ, ఒ.చాణక్య, బి.రాజారెడ్డి పాల్గొన్నారు.

2న మెగా జాబ్‌మేళా : బిసివై

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విజయవాడలోని మంగళగిరి డిజిపి కార్యాలయం సమీపంలోని హ్యాపీ రీసార్ట్స్ భవనంలో సెప్టెంబరు 2, 3వ తేదీల్లో భారత చైతన్య యువజన పార్టీ(బిసివై)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలంటూ ఆ పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిసివై అధినేత రామచంద్ర యాదవ్ జాబ్ మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. కర్ణాటక, తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బహుళ జాతి కంపెనీలలో పరిచయాలు పెట్టుకుని సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇప్పించే దిశగా సన్నాహాలు చేస్తున్నారన్నారు. జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పదోతరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, పాలిటెక్నిక్, పీజీ, బిటెక్, ఎంబిఎ, ఎంసిఎ కోర్సులు పూర్తిచేసి, 18 నుంచి 35 ఏళ్లలోపు వారు ఉద్యోగాలకు అర్హులన్నారు. జీతం రూ.13 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఉంటుందన్నారు ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మేళా నిర్వహిస్తామని, ఉద్యోగాలకు ఎంపికైన వారికి అదేరోజు నియామక పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని ఉద్యోగావకాశాలు పొందాలన్నారు. మేళాకు సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ యాదవ్, ఉత్తన్న, రవి, సురేష్, సింహాద్రి పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బిసివై నాయకులు

అర్జీలపై సానుకూలంగా స్పందించండి : గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలపై సానుకూలంగా స్పందిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ గిరీష పిఎస్ విజ్ఞప్తులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదిక స్పష్టంగా పంపాలన్నారు. ప్రతి అధికారి స్పందన ద్వారా స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా చదివి రోజుకు అరగంట పాటు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎలోని దరఖాస్తులన్నింటినీ వేగంగా గడువులోగా పరిష్కరించాలని ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. అర్జీలన్ని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

దొంగదారులే చంద్రబాబు రహదారులు

- రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

ప్రజాశక్తి -వాల్మీకిపురం

వెన్నుపోటు, ఓటుకు నోటు, దొంగ ఓట్లు, అడ్డదారులు, దొంగ దారులు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రహదారులని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొంగ ఓట్లు లేకుంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అదృశ్యం అవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు తొలగిస్తుంటే చంద్రబాబుకు గుబులు పుట్టుకుందన్నారు. దశాబ్దాలుగా దొంగ ఓట్లతో పబ్బం గడుపుకుంటూ, నెగ్గుకు వస్తున్న టిడిపి నైజాన్ని 2019 ఎన్నికల ముందు పసిగట్టిన వైసిపి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో అప్పట్లోనే 30 లక్షల ఓట్లు తొలగించారని, ఇంకా ఉన్న దొంగ ఓట్ల తొలగింపుకు పారదర్శకంగా విచారణ జరిపి చర్యలు చేపడుతుంటే టిడిపికి పునాదులు లేకుండా పోతాయన్న భయంతో చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘానికి తప్పుడు ఫిర్యాదు చేయడం సహేతుకం కాదన్నారు. దొంగ ఓట్లను సాక్ష్యాలతో ధ్రువీకరించి తొలగిస్తుండగా, టిడిపి ఓట్లు తొలగిస్తున్నారని గగ్గోలు పెట్టడం విడ్డూరమన్నారు. ఒక కుప్పం నియోజకవర్గంలోనే 40 వేలకు పైగా దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు ఉన్నాయని, 2019 ఎన్నికల ముందు మంగళగిరిలోనూ 20వేలకు పైగా దొంగ ఓట్లు చేర్పించినట్లు తెలిపారు. పీలేరు నియోజకవర్గంలోనూ దాదాపు 10 వేల దొంగ ఓట్లుచేర్పించారని, టిడిపి భవిష్యత్తు మొత్తం దొంగ ఓట్లు, వెన్నుపోట్లు, మోసాలతో సాగిందన్నారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 3,98, 34,776 ఓట్లు ఉండగా, 2023 మార్చి 31 నాటికి 3,97,96,678 ఓట్లు ఉన్నట్లు, 38 వేల ఓట్లు తగ్గాయని, ఇప్పటికీ సుమారు 30 లక్షల దొంగ ఓట్లు ఉన్నట్లు తెలిపారు. టిడిపికి ఇప్పుడున్న 23 అసెంబ్లీ స్థానాలు కూడా లేకుండా పోతాయన్న దిగులుతోనే చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేశారన్నారు. దొంగ ఓట్ల తొలగింపుతో కుప్పం నియోజకవర్గంలోనూ ఓటమి తప్పదన్న వాస్తవం తేలిపోవడంతో చంద్రబాబు నాయుడుకు నిద్ర పట్టడం లేదన్నారు. దొంగ ఓట్లు, వెన్నుపోట్ల రాజకీయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేస్తుందన్నారు. ప్రజలకు చేసిన మంచిని చెప్పి ఎన్నికల్లో గెలవాలి తప్ప, అడ్డదారులు, దొంగదారుల్లో గెలవాలనుకోవడం సిగ్గుచేటన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న యాంటీనా ప్రత్యేక విభాగాధిపతులు

యాంటీనా డిజైన్‌పై వర్క్‌షాపు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో యాంటీనా డిజైన్ ఫ్యాబ్రికేషన్ అండ్ లింక్ డెప్లాయ్‌మెంట్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాంటినా ఇంజినీర్స్ మూంబ్స్ ల్యాబరేటరీ పూనే నుంచి అనిరుద్ధ్ కులకర్ణీ, బోపలే పాల్గొని యాంటీనా బేసిక్స్ అండ్ డిజైనింగ్, దాని అప్లికేషన్స్ గురించి విద్యార్థులకు వివరించి వివిధ రకాల యాంటీనాలపై ప్రయోగాత్మకంగా విద్యార్థులకు తెలియజేశారు. యాంటీనా, ఫ్యాబ్రికేషన్, యాంటీనాను రియల్ టైమ్ అప్లికేషన్‌లో ఉపయోగించే తీరుపై విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ల్యాబరేటరీలలో విద్యార్థులు యాంటీనాలు గురించి ప్రయోగాలు చేశారు. ప్రస్తుత తరుణంలో యాంటీనా చాలా ఉపయోగకరమని, చంద్రయాన్-3 విజయవంతంలో యాంటీనా కీలక పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలు ముఖ్య విషయాలు తమ కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు వివరించడంపట్ల కళాశాల గౌరవ కార్యదర్శి డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, పరిపాలనాధికారి నూకా సుబ్బారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్ నాగరాజు, డాక్టర్ కె.ప్రసాద్, ఎస్.ఫయాజ్ బేగమ్, బి.రాకేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాదాలకు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజలు వివాదాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద ప్రవర్తన కలిగి ఉంటే వారి గురించి పోలీసులకు సమాచారం అందించాలని అర్బన్ సిఐ నరసింహారావు తెలియజేశారు. సోమవారం పట్టణంలో కార్బన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉస్మాన్ నగర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. పత్రాలు సరిగా లేని, అనుమానాస్పద వాహనాలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పత్రాలు సరిగా లేని 30 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఉస్మాన్ నగర్ సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించడం వలన రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వివాదాస్పద వ్యక్తిత్వం కలిగిన వారికి హెచ్చరికలు చేయడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళల అక్రమ రవాణాపై గ్రామజ్యోతి సొసైటీ, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ జ్యోతి సొసైటీ సుభద్ర మాట్లాడుతూ సమాజంలో మహిళలు అక్రమ రవాణాకు గురికావడం గురించి వివరించారు. విద్యార్థులు విద్యలో బాగా రాణించాలనే ప్రాముఖ్యతను తెలియజేశారు. పెళ్లి పేరుతో, ప్రేమ పేరుతో,ఉద్యోగులను సెక్స్ పేరుతో, బాండెడ్ లేబర్స్ పేరుతో బెగ్గింగ్ పేరుతో వ్యభిచారం పేరుతో అమ్మాయిలు, అబ్బాయిలను మానవక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. సినిమాలలో, సీరియళ్ల అవకాశం కల్పిస్తామని మత్తు పదార్థాలు ఇచ్చి వారిని ట్రాఫికింగ్ చేయించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మానవ, మహిళల అక్రమ రవాణాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మూలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఒ సుజాత మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, వారి ఆరోగ్య పరిస్థితులు స్థితిగతుల గురించి మానవ అక్రమ రవాణా గురించి క్లుప్తంగా వివరించారు. పోస్టర్ మేకింగ్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వనజ, యాస్మిన్, ఎస్.హాజీర ఖానం, గ్రామజ్యోతి సొసైటీ సిబ్బంది షాజహాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న సుభద్ర

నూతనంగా ఎన్నికైన జెవివి నాయకులు

జెవివి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - రాయచోటి

జన విజ్ఞాన వేదిక నూతన కమిటీని పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్‌లో సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా హరీంద్రనాథ శర్మ, రెడ్డెన్న, హరినాథ్‌రెడ్డి గౌరవ సలహాదారులుగా వై.సి.రెడ్డప్పరెడ్డి, జిల్లా కమిటీ అధ్యక్షులుగా ప్రభు చరణ్, ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ రెడ్డి, కోశాధికారిగా రామయ్య, ఉపాధ్యక్షులుగా కరుణాకర్ రౌఫ్ బాషా,రవీంద్రనాథ్‌రెడ్డి, జయచంద్ర, ప్రతాపరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శులుగా రాజయ్య నరసింహులు ఇమాంబాష, అసలు చంద్ర, మనోహర్ పాల్గొన్నారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ప్రతి రంగమూ గ్లోబలైజేషన్ వైపు

ప్రజాశక్తి - రాయచోటి

ప్రపంచంలోని ప్రతి రంగమూ గ్లోబలైజేషన్ వైపు అడుగు లేస్తోందని సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో గూగుల్ డెవలపర్స్ స్టూడెంట్స్ క్లబ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నికల్ విద్యను అభ్యసించే విద్యార్థులు గూగుల్ డెవలపర్స్ స్టూడెంట్స్ క్లబ్‌లో సభ్యునిగా చేరి వివిధ ప్లాట్ ఫారమ్‌లలో నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. ఈ గూగుల్ డెవలప్ ఫర్ స్టూడెంట్స్ క్లబ్ 110 దేశాలలో వివిధ యూనివర్సిటీలలో స్థాపించబడి మిషన్ లెర్నింగ్, ఆండ్రాయిడ్, గూగుల్ క్లౌడ్, హ్యాక్తాన్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించడం వల్ల విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ క్లబ్‌లో సభ్యత్వం, సర్టిఫికెట్లు పొందడం వల్ల ఉద్యోగ ప్రయత్నాలలో ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎప్పటికప్పుడూ టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అండర్-16 క్రికెట్ టోర్నీ విజేతగా కడప జట్టు

కడప: ఈనెల 10 నుంచి 28 వరకు నెల్లూరు జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన ఎసిఎ సౌత్ జోన్ అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో కడప జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో కడప, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జట్లు పాల్గొన్నాయి. లీగ్ పద్ధతిలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో కడప జట్టు 4 మ్యాచ్‌లు ఆడి 14 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. 12 పాయింట్లు సాధించిన నెల్లూరు జట్టు రెండవ స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో కర్నూలు జట్టు నిలిచింది. ఏసీఎ సౌత్ జోన్ అండర్ 16 మెన్స్ మల్టీ డే క్రికెట్ టోర్నమెంటులో కడప జట్టు 14 పాయింట్లు సాధించి విజేతగా నిలవడం పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ రెడ్డి, కార్యదర్శి అవ్వారు రెడ్డి ప్రసాద్, డిసిఐ కాజా మైనుద్దీన్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

'పేద ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యం'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక అవసరాలు తీర్చడమే శుభకృతి చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్ లక్ష్యమని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీహరి తెలిపారు. సోమవారం జిల్లాలో మొదటి బ్రాంచ్‌ను పట్టణంలోని మార్పురివీధిలో ముఖ్య అతిధిగా హాజరైన ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ రామలింగారెడ్డి, పెద్దమండ్యం ఎంపిడిఒ శ్రీధర్‌రావు మదనపల్లె శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ శుభకృతి చిట్ ఫండ్ సంస్థలో చందాదారులుగా చేరి కుటుంబ ఆర్థిక అవసరాలను, ఇతర ఆర్థిక ఇబ్బందులను అధిగమించవచ్చునని సూచించారు. భారత ప్రభుత్వంచే రిజిస్టర్ కాపాడడంతోపాటు నిబంధనలు పాటిస్తున్న సంస్థ అని పేర్కొన్నారు. శుభకృతి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ఇప్పటికే నెల్లూరు, ఒంగోలు, తిరుపతిలలో గడిచిన 25 సంవత్సరాలుగా బ్రాంచ్‌లు సేవలు అందిస్తున్నాయని, నాలుగవ బ్రాంచ్ మదనపల్లిలో ప్రారంభించామన్నారు. బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో మదనపల్లె బ్రాంచ్ మేనేజర్ నరసింహులు, ఒంగోలు బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, కడప బ్రాంచ్ మేనేజర్ పార్థసారథి, తిరుపతి బ్రాంచ్ మేనేజర్ నాయక్, నీరుగట్టి రమణ, వలసపల్లె వెంకటరమణ, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్‌ను ప్రారంభిస్తున్న శ్రీహరి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరాజు

రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న మహా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని డిఆర్‌డిఎ రాష్ట్ర మాజీ అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం తన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేనాని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం కోసం రాజంపేటలోని పార్టీ కార్యాలయం వద్ద మహా రక్తదాన శిబిరం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలోని సిద్దవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, వీరబల్లి, సుండుపల్లి మండలాలలోని జనసే నపార్టీ నాయ కులు, జనసైనికులు, వీర మహిళలు, పవన్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నందలూరు మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, పివిఆర్ కుమార్, నాసిర్‌ఖాన్, సింగం శెట్టి సూరి, పత్తి వెంకటసుబ్బయ్య, ఒంటేరురాజా, షేక్ మున్న, ఒంటిమిట్ట మల్లిఖార్జున, సురేష్, నందలూరు గురివిగారి వాసు, ఈశ్వర్, గోపి, మౌలా, కట్టారు బాబు, రాజా ఆచారి, తేజ, నారాయణ, చిట్టె భాస్కర్, భీమనేని నాని, సురేష్, రాజా, రవిశెట్టి, గంగాధర్, మున్నా, వీరబల్లి పవన్, సాయి, రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులరెడ్డి

సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాయకుల సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసిపి నాయకులు బస్టాండ్ సర్కిల్లో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ మహదేవరెడ్డి, ఎంపిటిసి వెంకటరమణ, నాయకులు రెడ్డిభాస్కర్, రామారావు, రాజన్న, ఎర్రయ్య, యోగానందరెడ్డిలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి కృషి చేశానని చెప్పారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు తాను పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారని అన్నారు. పార్టీ కోసం అంకిత భావంతో కష్టపడే వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేరుస్తానని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డిభాస్కర, రామారావు, సర్పంచ్ మహదేవరెడ్డి, ఎంపిటిసి వెంకటరమణ, కొండగాల రమణ, రాజన్న, ఎర్రయ్య, రాజగోపాల్, యోగానందరెడ్డి, ఆదినారాయణ, వాసు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తున్న ఎంఇఒ తిరుమలరావు

మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఎగువ రెడ్డిపల్లి, రెడ్డిపల్లి, టి.కమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలను సోమవారం నాడు మండల విద్యాశాఖ అధికారి నాగతిరుమలరావు ఆకస్మిక తనిఖీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలను, మరుగుదొడ్లను చుట్టు పక్కల పరిసరాల పరిశుభ్రత గురించి ఆరా తీశారు. మధ్యాహ్నం భోజనంను తనిఖీ చేశారు. నాడు నేడు పనుల స్థితిగతుల గురించి అధ్యయనం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందించాలని తెలిపారు. బియ్యం గుడ్డు తదితర వాటి గురించి ప్రధానోపాధ్యాయురాలును అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కూల్కు విద్యార్థులకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకువస్తే మేము పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు, ప్రధానో పాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని శస్త్ర చికిత్సకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రామసముద్రం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జైబాసుహానకు శస్త్ర చికిత్స కోసం పలువురు దాతలు ఆర్థిక సాయం చేశారు. అమరావతిలో ఆగోస్ సంస్థలో సీనియర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న చింతల చంద్రబాబు రూ.10 వేలు, అతని సోదరుడు చింతల రమేష్‌బాబు రూ.15వేలను కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్, రమేష్‌బాబు దంపతులు ఆధ్వర్యంలో జైబా సుహాన తల్లికి అందించారు. విద్యార్థిని శస్త్ర చికిత్సకు తమ వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

తంబళ్లపల్లి : మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన ముఖ్యమంత్రి అప్పుడే ఆరోగ్యం చేకూరుతుందని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ తెలిపారు. సోమవారం మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. నెలసరి సమయంలో వాడే ప్యాడ్స్ వినియోగంపై వివరించారు. కార్యక్రమంలో పురుషోత్తం, సునీల్, పవన్ ,దినకర్, సిరాజ్ పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణకు పోరాటం చేయాల్సిందే

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

కేంద్ర ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ పై చూపుతున్న నిర్లక్ష్యం వైఖరిపై ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సిందేనని జిల్లా నాయకులు మనోహర్ కోరారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయ సమావేశపు హాల్లో ఎంఆర్‌పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపట్టనున్న విశ్వరూప సభకు మాదిగలు ఐక్యంగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవీంద్ర, మల్లికార్జున, వెంకటప్ప, రమణ ,గోపీదిన్నే మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పెద్దూరు గిరిజనులకు పట్టాలివ్వాలి : సిఐటియు

డిటి సుమనికి వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-చిట్వేలు

మండల పరిధిలోని నగిరిపాడు పంచాయతీ, పెద్దూర్ గ్రామానికి చెందిన గిరిజనులు 13, 99 సర్వే నెంబర్లులలో అనుభవంలో ఉన్న ఎనిమిదవ అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాల పంపిణీ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, సోమవారం చిట్వేలి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గిరిజనులు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పొలంలో ఉలవలు, రాగులు, పెసలు, వర్షపు ఆధారపంట ఆధారంగా పనులు చేసి జీవించసాగారని, ప్రకృతి వైపరీ త్యాలు వలన అగ్రవర్ణాల తోటల్లో, నివాసాలు ఉండ సాగారని దాదాపు 100 కుటుంబాలపైగా జీవనం సాగిస్తున్నారని, ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇచ్చి, సాగుకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఫారెస్ట్ అధికారులు తమ హద్దులు కోసం కాలువలను కొట్టారని, ప్రస్తుతం అవగాహన లేని సచివాలయ సర్వేర్లతో సర్వే చేసి, ప్రభుత్వ స్థలాన్ని, ఫారెస్టుకు అప్పజెప్పే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. అదే సర్వేనెంబర్ పొలాల్లో అగ్రవర్ణాలకు పట్టాలు ఇచ్చినప్పుడు, యానాదులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. గిరిజనులకు జగనన్న కాలనీలో ఒక్క ఇంటి స్థలం కూడా ఇవ్వలేదన్నారు. ధర్నా అనంతరం డిటి సమనిని కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు, కొత్త నాని, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, జిల్లా నాయకులు, బొజ్జ శివయ్య, నగరపాటి మల్లికార్జున, నందు, కెవిపిఎస్ నాయకులు, నరసింహులు గురయ్య, నాగరాణి, కొండయ్య, కన్నెమ్మ, రాజమ్మ యూనియన్ నాయకలు, గిరిజనులు పాల్గొన్నారు.

ఇసుక దందాను అరికట్టాలి : 'బత్యాల'

ఇసుక గుంతలో నిల్చొని నిరసన తెలుపుకుతన్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి నాయకులు ఇష్టానుసారంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారని, కోర్టు తీర్పులను సైతం అతిక్రమించి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాచెంగల్రాయుడు ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని మందరం ఇసుక క్వారీ వద్ద నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఇసుకను తవ్వగా ఏర్పడిన నీటి గుంటలలో దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి, ఆయన అనుచరులు ఇసుక దందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వారీలకు అను మతులున్నాయా, ఉంటే ఎన్ని అడుగుల లోతు వరకు ఎంత మేర ఇసుక తవ్వాలో సూచించే బోర్డులను క్వారీల వద్ద ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ చర్యలు చేపట్టా లన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు మందరం, నందలూరు, ఇసుకపల్లి, సుండు పల్లెల్లో అక్రమంగా క్వారీలు నిర్వహిస్తూ ఒక ట్రిప్పు రూ.2 లక్షలు ధరతో టిప్పర్లతో యదేచ్ఛగా హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి తదితర నగరాలకు తరలిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. కలెక్టర్ స్పందించి అనుమతులున్న క్వారీలకు బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రూరల్ సిఐ పుల్లయ్య ఇసుక క్వారీ వద్దకు చేరుకుని నిరసన విరమించుకుని చట్ట పరంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించడంతో బత్యాల నిరసన విరమిం చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శి మందా శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు అబూబకర్, తెలుగు మహిళ అనసూయమ్మ, జ్యోతి, జడ శివ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

బిసి హాస్టల్లో అబైట్ ద్రావణాన్ని పిచికారి చేస్తున్న వైద్యసిబ్బంది

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని పాఠశాల ఆరోగ్య కార్యక్రమాల్లో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో సోమవారం ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, బిసి బాలికలు, బిసి బాలుర వసతి గృహాలలో స్థానిక వైద్యాధికారి మనోజ్‌చంద్ర ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. వసతి గృహం గదులు, ఆవరణంలో క్రిమి, కీటక రసాయనాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి మాట్లాడుతూ దోమలు ప్రమాదకర, ప్రాణాంతక వ్యాధులను కలిగిస్తాయన్నారు. దోమలు కుట్టడం వలన మలేరియా, డెంగీ, బోదకాలు వంటి వ్యాధులు వస్తాయన్నారు. దోమ కాటు నుంచి రక్షణ కొరకు పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, రాత్రిపూట దోమతెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజా, మలేరియా సబ్ యూనిట్ అధికారి స్వామిదాస్, ప్రిన్సిపల్, హాస్టల్ వార్డెన్లు, ఆరోగ్య సిబ్బంది, సూపర్వైజర్ మహేష్, ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు : 'గడికోట'

శ్రీకాంత్‌రెడ్డిని పూలమాలతో ఆహ్వానిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-గాలివీడు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని పూలికుంట సచివాలయ పరిధిలో బోరెడ్డిగారిపల్లె గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. బోరెడ్డిగారిపల్లె గ్రామంలోని తాండా, బోరెడ్డిగారిపల్లె, బక్కిరెడ్డి ఇండ్లు, గొందిపల్లెలలో ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి పథకాలు అందేలా అధికారులును ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సిఎం.జగన్ దేశానికే ఆదర్శంగానిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కుర్మయగారి రమేష్ రెడ్డి, నాయకులు గుమ్మ అమరనాథ్ రెడ్డి, ఎంపిటిసి గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి,సర్పంచ్ లు ఉమాపతిరెడ్డి, దేరంగుల నారాయణ, ఉమా ప్రభాకర్, జానకిరామంజులురెడ్డి, కామసాని కేశవరెడ్డి, ఉప సర్పంచ్ మన్సూర్‌బాషా, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్‌రాజు

అద్దేపల్లి ప్రతాప్‌రాజు

ప్రజాశక్తి - రాజంపేట

టిడిపి తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలన అంతమై టిడిపి పాలన తథ్యమని ఆయన అన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బటన్ నొక్కుడు కార్యక్రమాలు మినహా మరే అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు దగా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాతో ప్రజలకు ఇసుక దొరకడం కరువైందని..ఇసుక బంగారంను తలపిస్తూ భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసిన ప్రభుత్వం ఇదేనన్నారు. ఒక వైపు బటన్ నొక్కి ప్రజలకు ఆర్థిక భరోసా అందిస్తున్నామని చెబుతూనే మరో చేత్తో విద్యుత్ చార్జీలు, చెత్తపన్ను, లిక్కర్ ధరల పెంపు, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించలేక ఆకాశాన్ని అంటించిన ఘనత సింఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి శ్రేణుల దాడులు, భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. టిడిపి భవిష్యత్ గారెంటీ కార్యక్రమానికి అడుగడుగనా అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. గతంలో టిడిపిని వీడి వైసిపిలో చేరిన వారు ఆ పార్టీ నేతల నిజ స్వరూపం, పాలన చూసి విసిగి వేసారిపోయారని తిరిగి టిడిపిలోకి వస్తున్నారని తెలిపారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు దూరదృష్టి కలిగిన నేత, సంపదను సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయగల దమ్మున్న పాలకుడన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా రంజక పాలన అందిస్తారన్నారు. మహాశక్తి పథకం ఆడబిడ్డ నిధి క్రింద 18 నుంచి 60 సం మహిళలకు నెలా నెలా 1500, మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పేరుతో కుటుంబంలో విద్యార్థులు ఎంత మంది ఉంటే అందరికీ ఏటా పదిహేను వేలు ఇస్తారాన్నారు. యువగళం పేరుతో యువకులకు మూడు వేలు ప్రతి నెలా నిరుద్యోగ భృతి, బిసిలకు రక్షణ.. పూర్‌టురిచ్ పథకాలు ఎంతగానో ప్రజలకు ఉపయో గపడతా యన్నారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో కృషి చేస్తానన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు తమదైన శైలిలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

వంద శాతం జిఇఆర్ సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

విద్యార్థుల నమోదులో నూరు శాతం స్థూల నమోదు నిష్పత్తి (జిఇఆర్) సాధించిన తొలి జిల్లాగా అన్నమయ్య నిలవాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్ నుంచి పలు అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని బడికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటి సర్వే చేపట్టి గుర్తించిన పిల్లల్ని పాఠశాలలో చేర్పించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి చిన్నారి విద్యార్థి వివరాలు పక్కాగా నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలో 683 మంది వాలంటీర్లు ఇంకా సర్వే ప్రారంభించలేదని, త్వరగా వాలంటీర్లు సర్వే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్, వెబ్ లింకేజ్ పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని విఆర్‌ఒ, విఆర్‌ఎలను ఆదేశించారు. ఓటర్ తయారీలో భాగంగా డిలేషన్ వెరిఫై జాగ్రత్తగా చేయాలని సూచించారు. వెరిఫికేషన్ గురువారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గడపగడప మన ప్రభుత్వంలో చేసిన పనులకు సంబంధించి బిల్స్ పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలన్నారు. జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు త్రవ్వకాలు సంబంధించి మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటాలతోనే విభిన్న ప్రతిభావంతులకు గుర్తింపు

పీలేరు : పోరాటాల ఫలితంగానే విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు సాధ్యమైందని నియోజకవర్గ ఎంఎస్‌పి ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్ తెలిపారు. విహెచ్‌పిఎస్16వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా సోమవారం గ్రామ, గ్రామాన ఘనంగా నిర్వహించాలని మహా జననేత , ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె విశ్వనాథమాదిగ సూచనల మేరకు ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోటవెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విహెచ్‌పిఎస్ నాయకులకు సన్మాన సభ నిర్వహించారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

కుష్టువ్యాధి రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-కలకడ

జిల్లా కుష్టు, టిబి, ఎయిడ్స్ వైద్యాధికారి బి.రవికుమార్ పిఎంఒ శంభుప్రసాద్, డిపిఎంఎఒ ఎస్.దేవప్రసాద్, హెచ్ఇఒలు సోమవారం ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినారు. ఇక్కడ వైద్యాధికారి పి.జవహర్‌బాబు, జి.జయరామయ్య, ఎంపిహెచ్ఒలను ఆస్పత్రిలో కుష్టువ్యాధి గ్రస్తులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఎంఒ మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చులు, బుడిపెలను కుష్టివ్యాధి లక్షణములు కావచ్చుని, అలాంటివారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. కుష్టువ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తి చికిత్స తీసుకోవటం ద్వారా అంగవైకల్యమున నివారించవచ్చున్నారు. డిపిఎమ్ఒ మాట్లాడుతూ కుష్టువ్యాధికి ప్రభుత్వం అందించే మందులు బాగా పని చేస్తాయని కోర్స్ లాగా తప్పక తీసుకోవాలని క్రమము తప్పకుండా మందులు తీసుకోవాలని సూచించారు శ్రీనివాసపురం కాలనీలో ముత్యాల పద్మావతమ్మను కొత్త లెప్రసీ కేసుగా గుర్తించి, సకాలంలో మందులు వేసుకొవాలని సూచించారు. కార్యక్రమంలో జి.జయ రామయ్య, ఎంపిహెచ్ఇఒ, ఆరోగ్యకార్యకర్త డి.వరలక్ష్మి, ఆశ కార్యకర్త జి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రామమోహన్

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ రామమోహన్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. అర్జీదారులు పదేపదే తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే పని లేకుండా సమస్యలకు సత్వర పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సిబ్బంది అలసత్వం వహించడం తగదన్నారు. సమావేశంలో డిటి అమరేశ్వరి, ఆర్ఐ.రాజశేఖర్ విఆర్‌ఒలు పాల్గొన్నారు.

తెలుగు కవులు, రచయితల చిత్రపటాలను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ, అధ్యాపకులు

తెలుగు కవులు, రచయిత చిత్రపటాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందలూరు

వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు పండితులు గంగనపల్లె వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కవులు రచయితల చిత్రపటాలను ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి, ఎంఇఒ నాగన్న, మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ జంబు సూర్యనారాయణలు ముఖ్య అతిథిగా విచ్చేసి కవులు, రచయితల చిత్రపటాలను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా గంగనపల్లె వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుభాషా కళామతల్లి ముద్దుబిడ్డ లైన ఎంతోమంది కవులు, రచయితలు మాతృభాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అటువంటి వారిని భాషా దినోత్సవ నేపథ్యంలో స్మరించుకోవడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు గీత, రమణమ్మ, విజయకుమారి, ప్రమీల రోహేల్, ఆనందాచారి, సుబ్బరాయుడు, డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, బోగా వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రవిశంకర్‌రెడ్డి, మస్తాన్, వెంకటరమణ, ప్రసాదరావు, స్వర్ణలత, జ్యోతి ప్రియ, రమణమ్మ కాంట్రాక్టర్ రమేష్‌రెడ్డి, నందలూరు హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు డేవిడ్ పాల్గొన్నారు.


పల్లెబాట కార్యక్రమంలో వైసిపి నాయకులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వైసిపి పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, సంక్షేమ పాలన కోసం మరో మారు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని మండలం అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. సోమవారం గుండ్లపల్లి పంచాయతీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ మౌలాలి ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పల్లెలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందిన తీరుపై ఆరా తీశారు. ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న పథకాలు నేరుగా ప్రజలకే చెందుతాయని, కులం మతాలకు రాజకీయాలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత వైసిపి దేనన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎపిఒ అంజనప్ప, ఎటిఎంఎం గంగాధర్, సింగల్ చైర్మన్ భార్గవ్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, వైస్ ఎంపిపి కరీం, నాయకులు కోటిరెడ్డి, శివారెడ్డి, రామ్మూర్తి ,రవి నాయక్ పాల్గొన్నారు.

నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా రవీంద్రరెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా వాల్మీకిపురం మండలం పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వంగిమళ్ళ రవీంద్రారెడ్డి నియామకమయ్యారు. దీనికి సంబంధించి డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సాయంత్రం ఆయన ఉపాధ్యాయులతో డిఇఒను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ లు ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంచటానికి కృషి చేయాలన్నారు. ఎకో క్లబ్‌లకు వార్షిక గ్రాంట్‌గా త్వరలో రూ.5 వేలు అందిస్తున్నటు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి డిఇఒ వరలక్ష్మి, కార్యాలయ ఎడి ప్రసాద్‌బాబు, పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శ్రీనివాసరాజు, జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, ఆపస్ సంఘ జిల్లా కార్యదర్శి నరసింహులు, క్లస్టర్ కో-ఆర్డినేటర్స్ శివలక్ష్మి, నాగరాజు, మధుమతి, నాగేంద్రారెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
43వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ - రాజంపేట
మంగళవారం 29-8-2023

ప్రజలతో ప్రజాశక్తి

'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలు గునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం, తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్క రణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000 దశకంలో పాలకులు బషీర్‌బాగ్‌లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటిలోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది. దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మధుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించివేయబడుతున్నాయి. రాజ్యాంగానికి ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోరణులు ప్రబలుతున్నాయి. అటవీ హక్కులకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా పాఠకులకు ముందస్తు సమాచారాన్ని అందించడంలో ప్రజాశక్తి ముందుంది. దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలిచ్చినా అవి నీటి మీద రాతలుగా మారాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ, రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలోనూ ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ, 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజలకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. తమ హక్కుల సాధనకు ఉద్యమించే ఉద్యోగ, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు, మహిళలు, విద్యార్థి, యువజనలకు బాసటగా నిలుస్తోంది. భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మతతత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది. భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. మున్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

(బి.తులసీదాసు)

తొలి తెలుగు వాగ్గేయకారుడు అన్నమయ్య

తొలి తెలుగు వాగ్ధేయ కారుడు తాళ్ళపాక అన్నమా చార్యులు. రాజంపేట – కడప రహదారి మార్గమధ్యంలోని మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తాళ్ళపాకలో నారాయణ సూరి, లక్కమాంబలకు జన్మించారు. క్రీ॥శ॥ 1408 సంవత్సర వైశాఖ మాస నక్షత్రంలో మూడు గ్రహాల ఉచ్చదశలోనున్నప్పుడు రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామంలో అన్నమయ్య జన్మించారు. చిన్నతనం లోనే వనజాక్షిచే ప్రసాదిం చబడిన జ్ఞానశక్తితో సర్వవిద్యలను నేర్చు కొన్నాడు. తాళ్ళపాకలో అన్నమయ్య ఆరాధ్య దైవంగా చెన్నకేశవస్వామి, సిద్దేశ్వర స్వామిని కొలిచేవాడు. తాళ్ళపాకలో చెన్నకేశవ ఆలయం, సుదర్శన ఆలయంలు ఉన్నాయి. సుదర్శన ఆలయంలో సుదర్శన చక్రం ప్రతిష్టించబడినది. సుద ర్శన చక్రం దేశంలో ఒక కాశిలో మాత్రమే ఉంది. అలాంటిది తాళ్ళపాకలో ఉండడంతో గొప్ప విశే షం. సిద్దేశ్వర ఆలయం 9, 10 శతబ్ధంలో నిర్మించినట్లు ఆధారాలున్నాయి. అంటరాని తనం కాలంలో కూడా సనాతనతో బ్రహ్మమొక్కడే పరబ్రహ్మక్కడే అని సర్వమతాలు ఏకమని చాటినాడు. అటు పిమ్మట తిరుమలకు బయలుదేరి అక్కడ స్వామి కీర్తనలు ఆలపించేవాడు. తల్లిదండ్రుల కోరక మేరకు తిరిగి తాళ్లపాకకు వచ్చి వివాహం చేసుకొన్నాడు. అన్నమయ్య భార్య తిమ్మక్క కూడా శుభద్రా పరిణయం రచించారు. అన్నమయ్య కుమారుడు పెద్ద తిరుమాచార్యులు కూడా కీర్తనలు రచించేవాడు. టంగుటూరును పాలిస్తున్న శాలువ నరసింహప్రభు అన్నమయ్యను ఆహ్వానించారు. అనంతరం అన్నమ్య ఆశీస్సులతో నరసింహ రాయులు పెనుగొండదీశాడు అయ్యాడు. రాజు తనపై సంకీర్తనలు రాయాలని కోరగా ఆయన తన సంకీర్తనలు స్వామి వారికే సొంతమని భక్తిని చాటు కొన్నాడు. ఇందుకు కోపించిన రాజు అన్నమయ్యను చెరశాలలో వేసి చిత్ర హింసలకు గురిచేశాడు. అతని భక్తికి పరవశమైన శ్రీనివాసుడు అన్నమయ్యకు విముక్తిని కలిగించి ప్రపంచ వ్యాప్తంగా ఆయన కీర్తిని ఇముడింప చేశాడు. అన్నమయ్య రచించిన 32 వేల సంకీర్తనలలో తిరుమల భాండాగారంలో దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్నాయి. అందులో కేవలం 14,358 కీర్తనలు మాత్రమే వెలుగులోకి వచ్చాయి. తాళ్లపాక గ్రామంలో ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలం నాటి అధికారి క్యాంబెల్ అన్నమయ్య కీర్తనలు వెలుగులోకి తెచ్చారు. 1978లో అన్నమాచార్య ట్రస్టును ఏర్పాటు చేశారు. అనంతరం 1982లో తాళ్ళపాక గ్రామాన్ని గుర్తించి టిటిడి దేవస్థానం వారు 1982లో అన్నమయ్య ఆరాధన మందిరాన్ని నిర్మించి అందులో విగ్రహాన్ని ప్రతిష్టించారు. అప్పటి నుండి జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నారు.

600 జయంతి ఉత్సవాలతో అన్నమయ్యకు గుర్తింపు

600 జయంతి ఉత్సవాల సందర్భంగా తాళ్ళపాక ముఖ ద్వారా వద్ద మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి, నాటి టిడిపి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 2008లో 108 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదనంతరం టిటిడి అధికారులు నామమాత్రం ఉత్సవాలు నిర్వహి స్తున్నారని ప్రజల నుండి విమర్శలు వెలువె త్తుతున్నాయి. టిటిడి అధికారులు అన్నమయ్య కీర్తిని ప్రచురింప చేస్తే మరింత భక్తులు సందర్శించే అవకాశం కలుగుతుంది.

- నేటికి అన్నమయ్య కీర్తనలు సజీవం
- ప్రతి ఏడాది జయంతి, వర్ధంతి వేడుకలు

బస్సు సౌకర్యం కల్పించాలి

రాజంపేట నుండి తాళ్ళపాకకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులు ఎక్కువ సంఖ్యలో దర్శించుకొని తాళ్ళపాకకు మరింత ప్రాచుర్యం వచ్చే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

– ప్రజాశక్తి–రాజంపేట అర్బన్

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మంగంపేట బెరైటీస్

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మంగంపేట బెరైటీస్‌తో కడప ఖ్యాతి విస్తరిం చింది. ఖనిజాల ఖిల్లాగా ఉన్న కడపకు ప్రపంచ పటంలో స్థానం లభించింది. జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం మంగంపేట వద్ద బెరైటీస్ ఖనిజ నిక్షేపా లున్నాయి. స్థానికంగా వీటిని ముగ్గురాయి అని పిలుస్తుంటారు. గతంలో భూ ఉపరితలంపైనే దొరికే ఖనిజాన్ని స్థానికులు పొడిగా చేసి ముగ్గులు వేసుకు నేవారు. క్రమంగా వీటిని ముగ్గురాయి అనే పేరుతో పిలిచేవారు. ప్రస్తుతం అదే పేరు స్థిరపడింది. 1940 ప్రాంతంలోనే బ్రిటీష్ ఇంజినీరింగ్ నిపుణులు ఈ ఖనిజాన్ని గుర్తించారు. రసాయనశాలలో పరీక్షించి బెరైటీస్‌గా గుర్తించారు. ఎక్కువ భాగం బేరియం సల్ఫేట్ ఖనిజాల్లో నిక్షిప్తమై ఉన్నట్లు నిర్ధారించారు. తరువాత కొందరు ప్రయివేట్ వ్యక్తులు ముగ్గురాయి వ్యాపారం ప్రారం భించారు. అప్పట్లో యంత్ర పరికరాలు పెద్దగా లేకపోవడంతో బెరైటీస్ ఖనిజాన్ని వెలికి తీయడం నెమ్మదిగా సాగేది. 1961 ఫిబ్రవరి 24న ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎపిఎండిసి) రంగప్రవేశం చేసింది. అప్పటికే 74 మిలియన్ టన్నుల ఖనిజ నిల్వలున్నాయి. మంగంపేట పరిసర ప్రాంతాల్లో సుమారు 161 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దేశంలో 98 శాతం ఖనిజ నిక్షేపాలు మంగంపేట ప్రాజెక్టులోనే ఉన్నారు. అమెరికా, రష్యా, జర్మనీ, మెక్సికో, మెరాకో, ఐర్లాండ్, బెరూ, థైర్లాండ్, చైనా, ఇటలీ, ఉత్తర కొరియా, టర్కీ దేశాల్లో బెరైటీస్ నిక్షేపాలున్నట్లు గుర్తించారు. ప్రపంచ ఎగుమతులలో 28 శాతం మంగంపేట నుంచి ఎగుమతి అవుతోంది. ఒకే చోట ఎక్కువ మందంతో ఖనిజం నిక్షిప్తమైంది మంగంపేట ప్రాజెక్టులోనే. స్పెసిపిక్ గ్రావిటీ పరంగా ప్రపంచంలోనే నాణ్యమైంది. చైనాలో ఎక్కువ విస్తీర్ణంలో నిక్షేపాలున్నాయి. కానీ నాణ్యత, గ్రావిటీ తక్కువ. అందు వల్ల చమురు నిల్వలున్న గల్ఫ్‌దేశాలు భారత దేశంవైపే మొగ్గు చూపు తున్నాయి. 4.2 స్పెసిపిక్ గ్రావిటీ కంటే ఎక్కువగా ఉన్న బెరైటీస్ ఈ ఖనిజాన్ని చమురు బావుల్లో ఉపయో గిస్తారు. ద్రవాన్ని పీల్చుకోక పోవడమే దీని ప్రధాన లక్ష్యం. అందున మంచి నాణ్యతగా ఉండడం అదనపు ఆకర్షణ. ఈ ఏడాదికి చైనా 3.50 మిలియన్ టన్నులు ఎగుమతి చేస్తుంటే భారత్ 1.70 టన్నులు ఎగుమతి చేస్తోంది. రేటు పరంగా భారత్ బెరైటీస్ ఖనిజానికి విలువ ఎక్కువ. తరువాత మెరాకో 0.92 మిలియన్ టన్నులు, యుఎస్ఎ 0.70 మిలియన్ టన్నులు, టర్కీ 0.25 మిలియన్ టన్నులు, ఇరాన్ 0.20, బెరూ 0.20 మిలియన్ టన్నులు ఎగుమతి చేస్తున్నాయి. ఉపయోగాలు బెరైటీస్ ఖనిజాన్ని గల్ఫ్‌దేశాల్లోని బోరు బావుల్లో డ్రిల్ చేయడానికి ప్రధానంగా ఉపయో గిస్తారు. ఇలా చేయడాన్ని డ్రిల్లింగ్‌మడ్ అంటారు. చమురును బెరైటీస్ పొడరు పీల్చుకోదు. చమురు బావుల్లోని చమురును వెలికి తీయడానికి పౌడర్‌ను లోపలికి పంపుతారు. పౌడర్ లోపలికి పోయిన వెంటనే చమురు వెలుపలికి వస్తుంది. దీన్ని శుద్ధి చేసి బ్యారక్‌లలో నింపుతారు. ఇరాక్ లోని చమురు ఎగుమతులలో అగ్రస్థానం భారత్‌దే. మంచి నాణ్యత కల్గిన బెరైటీస్‌ను ఇందుకు వాడుతారు. బెరైటీస్ ఖనిజంలోని బెరియంను వేరు చేసి, బేరియం మీల్‌గా వైద్యవిధానంలో స్కానింగ్ సందర్భాల్లో ఉపయో గిస్తారు. పేకముక్కలు నాణ్యంగా ఆకర్షణీయంగా ఉండడానికి ఈ పొడిని వాడుతారు. పేపర్, కాడ్‌బోర్డు, లెదర్, లినోలియం, ప్లాస్టిక్, పెయింట్స్, సిరామిక్, స్టీల్ హార్డినింగ్, గ్లాస్ ఫనీష్ వంటి రంగాల్లో బెరైటీస్‌ను వినియోగిస్తుంటారు. ఇన్ని ఉపయోగాలున్నా స్థాని కంగా పల్వరైజింగ్ మిల్లులు మినహా సంబంధిత పరిశ్రమలు లేవు. పరిశ్రమలు నెలకొల్పుతా మని ప్రభుత్వాలు హామీలు ఇస్తూనే ఉన్నాయి. అమలు మాత్రం లేదు. నవ్యాంధ్రలోనైనా ఏర్పాటవుతాయని యువత ఎదురు చూస్తోంది.

– ప్రజాశక్తి– రైల్వేకోడూరు

ప్రజాశక్తి పర్యాయపదం మోటూరు హనుమంతరావు

తెలకపల్లి రవి

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలంపాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతం త్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపు చ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయ మందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్ధశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నగ్జలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉర్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించడు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగస్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.

చదవండి!
చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప.
ఫోన్ : 08562 - 295623

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పేదలకు మెరుగైన వైద్యసేవ చేయడమే లక్ష్యం...

మల్లి హాస్పిటల్

మా తండ్రి నాగన్న హాస్టల్ వార్డెన్‌గా పనిచేసి ఎంతో మంది విద్యార్థుల సంరక్షకునిగా ఉంటూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారు. మా తండ్రి అడుగుజాడల్లోనే నేను కూడా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని తెలియజేస్తూ...

*మా మల్లి హాస్పిటల్‌లో శ్రీ నాగన్న (రిటైర్డ్ హెచ్.డబ్ల్యు.ఒ)
*లక్ష్మీదేవి, పద్మావతి మెమోరియల్ హాస్పిటల్‌లో పిల్లలకు, పెద్దలకు కామన్‌గా వచ్చే జలుబు, దగ్గు, జ్వరం, డెంగ్యూ, మలేరియా మొదలగు వ్యాధులకు చూడబడును.
*అన్ని వ్యాధులకు 24 గం॥లు చూడబడును. గుండెకు ప్రత్యేక పరికరాలు కలవు.
*ల్యాబ్ సౌకర్యం కలదు. *కిడ్నీ వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడును.
*తేలు, పాము కాటుకు, కామెర్లకు మందు ఇవ్వబడును.

ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నాము.
డాక్టర్‌ను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :
9550800609, 7702868507.

Dr.K.V.S. Mallikarjuan Swamy
B.H.M.S. Adv.P.G.D-EMC (Osmania)
Reg.No.6651
Ex.Medical Officer in Bollineni Super Speciality Hospital, Nellore.

ప్రజాశక్తి దినపత్రికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని,
విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి అభిమాని
రైల్వేస్టేషన్ రోడ్డు, రాజంపేట.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రజాశక్తి అభిమాని
పుల్లంపేట.

ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

" ప్రతి అక్షరం - ప్రజల పక్షం " అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.

జి.ఆదినారాయణరెడ్డి
ఎస్టీయూ స్టేట్ సెక్రటరి,
ఓబులవారిపల్లి, అన్నమయ్య జిల్లా.

కె.వెంకటనారాయణ
ఎస్టీయూ మండల ప్రెసిడెంట్,
ఓబులవారిపల్లి, అన్నమయ్య జిల్లా.

ఎల్.సుబ్రమణ్యం
ఎస్టీయూ మండల సెక్రటరి,
ఓబులవారిపల్లి, అన్నమయ్య జిల్లా.

వి.వి.సోమేశ్వరరావు
ఎస్టీయూ ఫైనాన్స్ సెక్రటరి,
ఓబులవారిపల్లి, అన్నమయ్య జిల్లా.

బి.సుబ్బరాయుడు
ఎస్టీయూ నాయకులు,
ఓబులవారిపల్లి, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని,
విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

బి.మదన్‌మోహన్ రెడ్డి, ఏ.పి.యం.
సి.సి.లు :
ఎమ్.విశ్వనాథ్, వి.సుబ్బరాయుడు, ఎస్.పారిజాత, డి.శ్రీనివాసులు, బి.అయ్యవారమ్మ, ఎమ్. ఏసోబు, పి.శాంతమ్మ, ఎన్.రామచంద్రయ్య, డి.రాజమోహన్‌రెడ్డి
పావని, అకౌంటెంట్
రాజంపేట, అన్నమయ్య జిల్లా.

నిజాం ఆంక్షలను అధిగమించి 'గోల్కొండ' పత్రిక ప్రారంభం



తెలంగాణా ప్రాంతంలో తొలి దినపత్రికను స్థాపించి, నిర్వహించిన ఘనత సురవరం ప్రతాపరెడ్డిగారిదే. ఈనాటి పరిశోధకులకు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే ఆధార గ్రంథాన్ని రచించిన ప్రముఖ చరిత్రకారుడాయన. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటికలపూడి గ్రామంలో 1896లో ఆయన జన్మించారు. కర్నూలు, మద్రాసులో విద్యాభ్యాసం చేసి న్యాయవాద వృత్తిని చేపట్టారు. ఆనాటి నిజాం ప్రభుత్వం పెట్టిన ఆంక్షలను అధిగమించి 1929 మే 10వ తేదీన గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తొలుత ఆయన 'ఆంధ్ర' అనే పేరుతో పత్రికను స్థాపించడానికి ప్రయత్నించగా నిజాం ప్రభుత్వం నిరాకరించింది. విధిలేక 'గోల్కొండ' పేరుతో పత్రికను ప్రారంభించారు. ఆ పత్రికద్వారా ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజలను చైతన్యం చేయడానికి కృషి చేశారు. వారానికి రెండుసార్లు వెలువడే 'గోల్కొండ' పత్రిక కొంతకాలానికి దినపత్రికగా మారింది. తన పత్రికద్వారా ప్రతాపరెడ్డి నిజాం రాష్ట్రంలో ఆంధ్రోద్యమ ఉధృతికి జీవితాన్ని అర్పించారు. అంతకుముందున్న 'ఆంధ్ర జనసంఘం"కు "ఆంధ్ర మహాసభ" అనే పేరును పెట్టింది ఆయనే. 1930 మార్చి 3వ తేదీన మెదక్‌జిల్లాలోని జోగిపేటలో జరిగిన మొట్టమొదటి ఆంధ్రమహాసభకు ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆయనకు అండగా రాజాబహదూర్ వెంకటరామారావుగారు తోడ్పడేవారు. గోల్కొండ పత్రికను 1948 వరకు నిర్వహించారు. ఆ తర్వాత కొంతకాలం నూకల నరోత్తమరెడ్డి సంపాదకత్వం వహించారు. ఆంధ్రోద్యమ ఆరంభం, విజయసాధనకు పరిపూర్ణ సాక్షి అయిన 'గోల్కొండ' పత్రిక 41 ఏళ్ల అనంతరం 1966లో ఆగిపోయింది. ◆

ప్రజాశక్తి ప్రస్థానం మహోజ్వలం

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ' పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా'.

భారతదేశంలో అభ్యుదయ భావాలు-పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా 'సోషలిస్టు' అనే వారపత్రిక 1922 ఆగుస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రకేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది.

సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి.

1934–39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించబడింది. ఆ కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో 'స్వతంత్ర భారత్' ఒకటి.

జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది.

1948–52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పని చేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949–51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగంతర్' గుజరాతీ భాషలో 'జై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో 'ప్రజాశక్తి' 'మళయాళంలో దేశాభిమాని', బెంగాల్‌లో 'స్వాధీనత' అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. ఏ్ర తి క్ లో్ల పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి, ఆ రోజుల్లో ఎంతోమంది ఉత్సాహపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు.25/–లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30/–లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్టులు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వాళ్లు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు

✍ వి.ఆర్.బొమ్మారెడ్డి

కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు

ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది.

ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో 'ప్రభ' అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ప్రచురింపబడిన పత్రిక 'నవశక్తి'. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజయవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొన్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడ నుండి వెలువడింది.

నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.

రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939–42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు..

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె కాక ఆనాడు ఒక కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదకవర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు.

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలోఅంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది.

1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివేయబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్య నాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రాష్ట్రాన్నే గాక విశాలాంధ్రను కూడా సాధించాలనే లక్ష్యంతో దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరు పెట్టారు ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలి - జనశక్తి దినపత్రిక

జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిని జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం

తరువాత1968 జులై 28న 'ప్రజాశక్తి' వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి తిరిగి దినపత్రికగా పునఃప్రారంభమై అప్రతిహతంగా ముందుకు సాగుతోంది.

పత్రిక అన్ని విభాగాల్లో పనిచేసిన డి.వి.సుబ్బారావు

ఉక్కులాంటి శరీరం, ఎప్పుడూ జర్రున చీదని ఆరోగ్యం, రోజుకు 16 గంటలు పనిచేసినా ఆలసట లేని జవసత్వం. అలాంటి మనిషిని ఒకపక్క టిబి, రెండో పక్క క్యాన్సర్, రెండూ మహమ్మారి రోగాలే పట్టుకుని మూలుగలు పీల్చేశాయి. సంవత్సరం నుంచీ డాక్టర్లు చేసిన ప్రయత్నం ఒక ఎత్తు అయితే, డివిఎస్ స్వయంగా సంవత్సరాలుగా కూడబెట్టుకొని వచ్చిన ఆరోగ్యంతో ఈ రోగాల నెదుర్కొని చేసిన పోరాటం మరొక ఎత్తు. అయినా రోగాలే జయించాయి. అతను ఓడిపోయాడు. కాని ఓటమిని ధీరుడుగా తలవంచి అంగీకరించలేదు. అసలతని జీవితమే అంత.

పార్టీ ఉద్యమ చరిత్రలో వందల వేల మంది కామ్రేడ్స్ దేశం కోసం, ప్రజల కోసం, పార్టీ కోసం సేవ చేస్తూ చనిపోయారు. వారిలో కసాయి ప్రభుత్వ జైళ్లలోనే గుళ్ళకు బలి అయినవారున్నారు. హఠాన్మరణాలకు గురయినవారున్నారు. జైళ్లలోనే చనిపోయినవారున్నారు. జబ్బుచేసి కాలం చేసినవారున్నారు. వారంతా ప్రజా రంగాల్లో ప్రజల మధ్య పనిచేస్తూ వచ్చినవారు.

కాని కామ్రేడ్ డివిఎస్ ప్రధానంగా ఆఫీసు కార్యకర్త. కేవలం కార్యకర్త మాత్రమే కాదు, పార్టీ కార్యాలయ ఆర్గనైజర్. ఆఫీసుల్లో పనిచేయగలిగిన అనుభవంకల కార్యకర్తలు కావల్సినంత మందిలేని పరిస్థితుల్లోనే పార్టీ సంస్థను ఏర్పాటుచేసి, బాలారిష్టాలను తట్టుకొని ఆ సంస్థకు స్వరూపం ఇస్తున్న తరుణంలోనే ఈ వ్యాధికి గురయ్యారు. కాస్త తగ్గిందోలేదో మళ్లా కార్యాలయంలో హాజరు, అదివరకు మధ్యాహ్నం పూట ఇంటికి భోజనానికి వెళ్లేవారు. ఇపుడు అది కూడా మానేశాడు. భోజనం ఇంటివద్ద నుంచి తెప్పించుకొని ఆఫీసులోనే మకాం పెట్టేశాడు. ఇంతలోనే అతని స్వతంత్రాన్ని ప్రభుత్వం హరించివేసింది. ఇపుడు అతని ప్రాణాన్నే హరించివేసింది.

ఇంగ్లీషులో ఒక సామెత వుంది. మావాడికి అన్ని విద్యలూ వచ్చుగాని ఒక్కదాంట్లోనూ నేర్పరితనం లేదనేది ఆ సామెత. కామ్రేడ్ డివిఎస్ తన జీవితంలో తన ఆచరణ ద్వారా ఈ సామెతకు విలువ లేకుండా చేశాడు. సిసలైన కమ్యూనిస్టులకు చేయలేని పని అంటూ ఏదీలేదు. పార్టీ ఇచ్చిన ప్రతీ బాధ్యతను నిర్వహించడంలో ఆయా విద్యలను నేర్చుకోవటమేకాదు : వాటన్నిటిలోనూ సెభాష్ అనేంత నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని సంపాదించాడు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్‌గా, విశాలాంధ్ర భవన నిర్మాణ బాధ్యుడిగా, ప్రెస్ మేనేజర్‌గా, సంపాదకుడిగా అన్నిటిలోనూ పనిచేశాడు. పై పనులన్నీ ఒకదానికొకటి సంబంధంలేని పనులు. ఒక్కొక్క పనిలో ఒక్కో రకమైన అనుభవం, నేర్పరితనం కావాలి. ఆ పనులన్నీ చేస్తూనే, అనుభవాన్ని సంతరించుకొన్నాడు. నైపుణ్యాన్ని సంపాదించాడు.

కార్యసాధకుడు డివిఎస్

అతను చదివిన బిఎ పుస్తకంలో ఒక ప్రచురణాలయం ఎలా నిర్వహించాలో లేదు. ఆ ప్రచురణాలయాన్ని నిర్వహించినపుడు భవన నిర్మాణం ఎలా సాగించాలో నేర్చుకోవటానికి అవకాశాలు లేవు. భవన నిర్మాణానికి, ఒక ప్రెస్‌ను నడిపించడానికి సంబంధంలేదు. ఈ పనులన్నింటికీ పత్రికా సంపాదకత్వానికి ఉత్తర, దక్షిణ ధృవాలకున్నంత దూరం. ఒకదానికొకటి పొంతనలేదు. ఈ పనులన్నీ పార్టీ ఇచ్చిన బాధ్యతలను ఎలా నిర్వహించటమో, కాదు కాదు – ఎలా విజయవంతంగా నిర్వహించటమో మాత్రమే తెలుసునుగాని చేతకాదని, అదేదో టెక్నికల్ పని అని, అంత భారం తాను నిర్వహించలేననే భీరువుకాదు. అదే కమ్యూనిస్టులలోని ప్రత్యేక లక్షణం. అలాంటి శక్తిని, పట్టుదలను, దీక్షను సంతరించుకోవడం అందరు కమ్యూనిస్టులూ అంత సులువుగా సాధించలేని పని. కాని కామ్రేడ్ డివిఎస్ సాధించాడు. అందుకనే అతన్ని మనం సంస్మరించుకొంటున్నాం. వాస్తవంగా చెప్పాలంటే విశాలాంధ్ర ప్రచురణాలయం రాష్ట్రంలోనే కాదు, మొత్తం దక్షిణ భారతంలోనే ఒక ప్రధాన సంస్థగా గుర్తింపు సంపాదించుకోగలిగిందంటే, స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్‌లో అచ్చు వేయించుకోవటమంటే పనితనాన్ని కోరే వారే అక్కడకు వెళ్తారనే పేరు సంపాదించుకోగలిగిందంటే దానికి పునాదులు వేసిన ముఖ్యుల్లో కామ్రేడ్ డివిఎస్ ఒకరు. ఈ సంస్థలన్నీ నిర్వహించటంలో బయట అనేక వ్యాపార సంస్థలతో, బ్యాంకులతో, అధికారులతో సంబంధాలు ఏర్పరచుకోవటం అత్యవసరమైంది. వ్యాపార సంస్థల నిర్వహణ కమ్యూనిస్టుపార్టీకి అదే మొదటి అనుభవమైనా, కామ్రేడ్ డివిఎస్ ఆ బాధ్యతను ఎంతో నేర్పుతో నిర్వహించారు.


డివి సుబ్బారావు

పార్టీలో వచ్చిన బేధాభిప్రాయాలను అవకాశంగా తీసుకొని డాంగేయులు విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున నడిచే సంస్థలను తమ జేబు సంస్థలుగా చేసుకొని కామ్రేడ్ డివిఎస్ తదితరులు బయటకు వెళ్లటంకన్నా మరో మార్గం లేకుండా చేశారు. నాయకత్వం చెప్పినంత మాత్రాన దానిలో నిజానిజాలతో పనిలేకుండా ఒక తలనెరిసిన సోదరుడు గంగిరెద్దులా తలూపి కామ్రేడ్ డివిఎస్ డబ్బు తిన్నాడన్న ఆరోపణ చేశాడు. అలా చేసినందుకు ప్రతిఫలంగా ఆయనకు ఆయన పనిచేసే విభాగంలో పట్టం కట్టారు. ఇదిచూచి, ఆయనకన్నా ఎంతోకాలం ముందునుంచి ఆ విభాగంలో పనిచేస్తూ వారి రాజకీయాలనే అనుసరిస్తున్న మిత్రుడు విసుగుచెంది సంస్థను విడిచిపెట్టి వెళ్లిపోయాడు.

కామ్రేడ్ డివిఎస్ అతని మిత్రులు వదలివెళ్లిన తర్వాత ఆ సంస్థలో ఏమి జరుగుతున్నదీ తెలుసుకోవటానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఈ సంస్థల నిర్మాణం, నిర్వహణలో 10–12 సంవత్సరాలపాటు సంపాదించిన అనుభవంతో జనశక్తి వారపత్రికను స్థాపించడంలో కామ్రేడ్ డివిఎస్ ప్రధాన పాత్ర పోషించాడు. జనశక్తి ద్వైవారపత్రికగా మారినపుడు ఇతర పనులతోపాటు సంపాదకవర్గంలో కూడా చేరి పనిచేస్తూ పార్టీ విధానాన్ని ముఖ్యంగా ఆర్థిక సమస్యలకు అన్వయిస్తూ అనేక వ్యాసాలు రాశాడు. కామ్రేడ్ డివిఎస్ 20 సంవత్సరాలపాటు పార్టీలో పనిచేశాడు. కాని ఆ 20 సంవత్సరాల్లో అతను 40 సంవత్సరాలు చేయగలిగినంత పనిచేశారు. అతని పార్టీ చైతన్యానికి ఇదొక నిదర్శనం. తాను అంతపనిచేస్తూ, ఇతరులు కూడా పనిచేయాలనేదే అతని తాపత్రయం. అలా పనిచేయకపోతే అతను ఏ విభాగంలో బాధ్యత వహించి పనిచేస్తుంటే ఆ విభాగంలో కామ్రేడ్స్‌పట్ల తన అసంతృప్తిని ప్రకటించేవాడు. ఈ వైఖరిని కొంతమంది కామ్రేడ్స్ అర్థం చేసుకోలేకపోయి వుండవచ్చు. కాని కార్యాలయాల్లో హోల్‌టైమర్లు ఎలా పనిచేయాలో అతన్ని చూసి నేర్చుకోవాల్సి వుంది.

పార్టీలో రివిజనిజం పట్ల అతని అసహ్యానికి, కోపానికి అవధులులేవు. అతను పార్టీ సభ్యులందరికీ కామ్రేడ్ కనగాల కుటుంబరావుతో కలసి రాసి పంపిన బహిరంగ లేఖ అందుకో మచ్చుతునక. 1964లో జరిగిన రాష్ట్ర పార్టీ మహాసభలో కామ్రేడ్ డివిఎస్‌ను కార్యవర్గానికి పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నదంటే, పార్టీ ఆయన ప్రజ్ఞావిశేషాలను గుర్తించిందనేది విదితం.

కామ్రేడ్ డివిఎస్ వజ్రసంకల్పుడు కాబట్టే ఎంతో ప్రధాన పాత్ర వహిస్తున్నాడు కాబట్టే అతనిపై నందా కన్నుపడింది. అతన్ని డిటెయిన్ చేసినా కూడా అతను వేసిన పునాదులు గట్టివి కాబట్టే నేడు కామ్రేడ్స్ జనశక్తి పత్రికను విజయవంతంగా నిర్వహించుకొని పోగలుగుతున్నారు.

ఇదే మా శపథం

కామ్రేడ్ డివిఎస్ లేనిలోటు తీర్చటం సులభం కాదు. కాని కామ్రేడ్స్ ఆ పని సాధించగలం. ప్రజాశక్తి ప్రెస్‌ను విజయవంతంగా నిర్వహించిన కామ్రేడ్ నాగులపల్లి కోటేశ్వరరావును కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. ప్రజాశక్తి, విశాలాంధ్ర మరింత బలీయంగా అవతరించాయి. ఆ పరిణామంలో డివిఎస్ నిర్వహించింది ఒక ముఖ్యపాత్ర. కామ్రేడ్ డివిఎస్ జనశక్తిని విజయవంతంగా నిర్వహిస్తుండగా కన్నుమూశాడు. చరిత్ర పునరావృతమవుతోంది. జనశక్తి నిజమైన ప్రజాశక్తిగా విజృంభిస్తుంది. సందేహం లేదు. ఆ ప్రజాశక్తి విజృంభించినపుడు ప్రజా విద్రోహులు, పార్టీ విద్రోహులు అందులో శలభాల్లాగా మాడిపోతారు. ఆ ప్రజాశక్తి విజృంభించడానికే మనం ఎడతెగని కృషిచేసి దాన్ని సాధించాలి. అలాచేస్తేనే మనం డివిఎస్‌కు నిజమైన జోహార్లు అర్పించగలం. అతని భార్య భిక్షావతి కామ్రేడ్ డివిఎస్‌కు సమమైన ఉజ్జీ.

'బాష్పాంజలి' నాడు అజ్ఞాతంగా వున్న నండూరు ప్రసాదరావుగారు రాశారు. ◆

పత్రికలపై కేంద్రం దాడి

కేంద్రప్రభుత్వం వార్తా పత్రికలు, మేగ–జైన్లకు ఉపయోగించే న్యూస్ ప్రింట్ దిగుమతిపై 10 శాతం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం దురదృష్టకరం. ఇప్పటికే నిర్వహణ వ్యయం పెరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పత్రికలకు ముఖ్యంగా చిన్న పత్రికలకు ప్రభుత్వ నిర్ణయం తలకు మించిన భారంగా మారుతుంది. కస్టమ్స్ సుంకాన్ని ఒక్కసారిగా పదిశాతం పెంచడం పత్రికలపై ప్రభుత్వదాడిగా పరిగణించాలి. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం బాగా తగ్గిపోయి పత్రికలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. డిజిటల్ మీడియా బాగా విస్తరించడంతో పత్రికల్లో ప్రకటనలు తగ్గిపోయాయి. పెద్ద పత్రికల్లో చాలా భాగం ప్రభుత్వకనుసన్నల్లోనే వుంటున్నాయి. మీడియా సంస్థలు క్రమంగా గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి పోతున్నాయి. ప్రభుత్వాల నుంచి ఇతరత్రా పెద్దఎత్తున రాయితీలు పొందుతున్న బడా పారిశ్రామిక వేత్తలు వారి ఆధీనంలోని మీడియా సంస్థల్లో వచ్చే లాభనష్టాలను లెక్క చేయరు. ప్రభుత్వం ప్రకటనల రూపంలోనూ ఇతరత్రా రాయితీల ద్వారా వారికి సహాయపడుతూనే వుంది. ఎటొచ్చీ మీడియం, చిన్న పత్రికల నిర్వహణే ప్రమాదంలో పడుతుంది. అధికారంలో వున్నవారు తమ అభిప్రాయాలు, ఆలోచనలు తప్ప మరొక ఆలోచన ప్రజల్లోకి వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. న్యూస్ ప్రింట్‌పై అదనపు పన్నులు విధించడం వల్ల పాలకుల పట్ల విమర్శనాత్మకంగా వ్యవహరించే పత్రికలను అదుపు చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంది. ఏటా దేశంలో ఉత్పత్తి అయ్యే న్యూస్‌ప్రింట్ పది లక్షల టన్నులు మాత్రమే. దేశంలోని వార్తా పత్రికలు, మేగజైన్లకు ఏటా 25 లక్షల టన్నుల న్యూస్‌ప్రింట్ అవసరం. అందుకని న్యూస్‌ప్రింట్ అవసరాల కోసం ఖచ్చితంగా దిగుమతులపై ఆధారపడాల్సిందే.

తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న కొన్ని పత్రికలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటనలను నిలిపివేసింది. ఇలాంటి పరిస్థితుల్లో న్యూస్ ప్రింట్‌పై అదనపు పన్ను విధించడం వెనుకవున్న ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా అర్థమవుతోంది. ప్రజాసమస్యలను, పక్కకునెట్టి తమకు అనుకూల వార్తలను మాత్రమే ప్రజలకు చేరేలా చేయడానికే ప్రభుత్వం పత్రికలపై ఇలాంటి దాడికి పూనుకొంది. పత్రికా స్వేచ్ఛను, సమాచారం తెలుసుకొనేందుకు ప్రజలకున్న హక్కును కాపాడాలనుకొనేవారెవ్వరూ ఇలాంటి విధానాలను సమర్థించజాలరు. ఇలా పత్రికలను అదుపుచేయాలనుకోవడం పత్రికా స్వేచ్ఛపై దాడిగానే భావించాలి. కేంద్రప్రభుత్వం మరో వైపున వర్కింగ్ జర్నలిస్టుల, మొత్తం కార్మికవర్గం హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోంది. 44 కార్మికచట్టాల స్థానే నాలుగు కోడ్‌లను ప్రవేశపెట్టాలనే ప్రయత్నం చేస్తున్నది. దేశవ్యాప్తంగా కార్మికుల, ఉద్యోగుల, జర్నలిస్టుల, పత్రికల్లో పనిచేసే ఇతర సిబ్బంది హక్కులు కాపాడుకొనేందుకు జరుగుతున్న పోరాటంలో మన వంతు పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఉంది. ◆



ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
పి.రెడ్డెయ్య, హెచ్‌డబ్ల్యూఓ
జి.లావణ్య, హెచ్‌డబ్ల్యూఓ
బాలికల హాస్టల్, జి.కె.రాజుపల్లె, సుండుపల్లి.
వై.యల్లయ్య హెచ్‌డబ్ల్యూఓ
ఎస్సీ బాలుర వసతిగృహం, సుండుపల్లి.
కె.ఓబులు, హెచ్‌డబ్ల్యూఓ
ఎస్సీ హాస్టల్, జి.కె.రాజుపల్లె, సుండుపల్లి.

జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాకమెత్తుకుంది
ధనస్వామ్య వర్గమ్ములు
నినదించే దినవార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
శ్రామిక జనశ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ప్రజాశక్తి దినపత్రిక

- డా॥ ఆరుద్ర

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ తాజా, పసందైన వార్తలు, విశ్లేషణలతో ముందుకు సాగుతూ 43వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.
ప్రజాశక్తి అభిమాని
చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మిక వర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
రాజంపేట, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

విజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
గోసాల దేవి
రైల్వేకోడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్
బొమ్మి నాగరాజు
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, చిట్వేలి.
పిగమాల రమేష్
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పుల్లంపేట.
నల్లకదిరిగాళ్ళ శాంతయ్య
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి! రా!

గొంతులేని వాళ్ళ గోడు
తెలపడానికి రా!
డంబాలను, ఆడంబరాలను
హతమర్చడానికి
అబద్ధాల చీకట్ల మీదికి స్వేచ్ఛా
స్వతంత్రపు
స్వర్ణకాంతులు ప్రసరిం
చడానికి
ప్రపంచాన్ని మార్చడానికి
ప్రజాశక్తి!రా!

- మహాకవి శ్రీశ్రీ

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
P.Zayarullah Khan
Correspondent
S.Elizs Basha
Head Master
Our Special Features
- Certified Teachers
- Quality and Competitive Education
- Soft Skills and Spoken English Classes
- Urdu and Arabic Education & Basic Computer Education
- Audio, Visual and Play Method Teaching
- Overall Performance Growth
- Awards and Rewards & Bus Facility
DARUL HUDAE E.M.U.P. School
New MPDO Office, Sundupalli, Annamaiah Dist.

కొయ్యబొమ్మల ఖిల్లా కడప జిల్లా

కొయ్యబొమ్మల ఖిల్లా కడప జిల్లా. ప్రాణం లేని బొమ్మల్లో కూడా జీవం ఉట్టి పడేలా బొమ్మల తయారీ ఇక్కడి ప్రత్యేకత. చిట్టెలుక నుంచి గనేశుడి వరకు ఎలాంటి బొమ్మనైనా అలవోకగా చెక్కగల సామ ర్థ్యం ఇక్కడి కళాకారులకు వెన్నతో పెట్టిన విద్య. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కొయ్యబొమ్మ కర్మాగారాల కుగ్రామమే శెట్టిగుంట. తమ పనితనంతో అప్పటి అమెరికా అధ్యక్షులు జార్జి బుష్ చేత సైతం ఔరా అనిపించిన దిట్టలు శెట్టి గుంట కళాకారులు. అయితే వారి పరిస్థిడు కడు దయ నీయ స్థితిలో ఉంది. బొమ్మలకు డిమాండ్ ఉన్నా ప్రభు త్వం సరైన చేయూత నివ్వకపోవడంతో కళాకారులు చెట్టుకొకరు, పుట్టకొకరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఒకప్పుడు కొయ్యబొమ్మల తయారీలో విశ్వవిఫణికి వేదికగా ఉన్న గ్రామమే ఈ శెట్టిగుంట. కడప జిల్లా రైల్వేకోడూరు మండలంలోని ఈ శెట్టిగుంట జాతీయంగా, అంతర్జా తీయంగా డిమాండ్ తెచ్చుకున్న కొయ్యబొమ్మల తయారీ కేంద్రం. 1920 నుంచి సుమారు 150 కుటుం బాలు ఇక్కడ కొయ్యబొమ్మల తయారీ చేస్తూ జీవనం సాగిస్తున్నాయి. స్థానిక అడవుల్లో లభ్యమయ్యే ఎర్రచందనం కలపను సేకరించి ఆ కలప తో వివిధ రకాల దేవతామూర్తులు, పూలకుండీలు, గృహోపకరణాలు, గ్లాసులు, భరిణలు, రాజు, రాణి బొమ్మలు తయారు చేస్తారు ఇక్కడి కళా కారులు. అలా తయారు చేసిన బొమ్మలను ఇతరత్రా వస్తువులను తిరుపతి, శ్రీకాళహస్తి, చెన్నయ్, బెంగు ళూరు, ముంబాయి వంటి ప్రాంతాల్లో విక్రయిస్తారు. అయితే ఇదంతా పదేళ్ల కిందటి మాట. అప్పటికీ, ఇప్పటికీ ఇక్కడి పరిస్థితి పూర్తిగా తారు మారైంది. కారణం ఎర్రచందనం కోసం దొంగలు చెలగేరిపోవడం. వారి కోసం అధికారులు దాడులు చేయడం వంటివి పెరిగిపోవడంతో కళాకా రులు అడవుల నుంచి కలప తెచ్చుకునేందుకు జంకు తున్నా రు. దీంతో బొమ్మల తయారీకి అవసరమైన ముడి సరుకు ఆగిపోయి చాలా మంది కళాకారులు ఉపాధి కోల్పోతున్నారు. దీనికి తోడు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోవడంతో వలస వెళు తున్నారు. చంద్రబాబు హయాంలో మాత్రం రాష్ట్ర రాజధాని స్థాయిలో స్టాల్స్ నడుపుకునే వెసులు బాటు ఉండేదనీ, బొమ్మల తయారీకి అవసరమైన ముడి సరుకు కూడా సకాలంలో అందేదనీ కళాకారులు చెబుతున్నారు. ఇపుడా పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముడిసరుకు ఇచ్చే వారు లేక, ప్రభుత్వం ఆదు కోక బతుకు భారమైందని కన్నీటి పర్యంతమయ్యారు. పూర్వం నుంచి బొమ్మలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న శెట్టిగుంట కళాకారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహ కారాలు అందడం లేదని తెలుస్తోంది. దీంతో బొమ్మల తయారీకి అవసర మైన ముడిసరుకు కొనేం దుకు ఇబ్బంది పడాల్సి వస్తోందని కళాకారులు వాపోతున్నారు. లేపాక్షి హస్తకళల కేంద్రం ఈ మధ్యనే శెట్టిగుంట కళాకారులకు ముడిసరుకు ఇచ్చి తమ కేంద్రం ద్వారా బొమ్మలు విక్రయిం చాలని తీసుకున్న నిర్ణయంపై కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బొమ్మలు బయట అమ్ముకునే వీలు లేకపోవడం కొంత బాధగా ఉందని చెబుతున్నారు.

– ప్రజాశక్తి – రైల్వేకోడూరు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
" ప్రతి అక్షరం - ప్రజల పక్షం " అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
మహబూబ్‌బాష
అగ్రికల్చర్ ఆఫీసర్
టి.సుండుపల్లి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
" ప్రతి అక్షరం ప్రజల పక్షం " అనే నినాదంతో ముందుకు సాగుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఇవే మా శుభాకాంక్షలు.
ప్రజాశక్తి అభిమాని
రాజంపేట.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
మండల రెవెన్యూ కార్యాలయం
మరియు సిబ్బంది, రైల్వేకోడూరు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
అప్పారాజుపేట, రాజంపేట.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, కార్మికవర్గ, ప్రజాగొంతుకై నినదిస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
ఆకేపాడు, రాజంపేట.

పత్రికా రంగం - సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుందరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదకవర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్ద్వంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమకూర్చవద్దనీ, తెలంగాణా పోరాటంలో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు.

సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహమాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న

నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు–అనుభవాలు'లో పేర్కొన్నారు. ◆

ప్రజాశక్తి వెన్నుదన్ను బొమ్మారెడ్డి

అన్ని దశలలోనూ బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై తొమ్మిదవ వసంతంలోకి అడుగు పెట్టిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

1917లో కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేపి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై ఏడవ వసంతంలోకి అడుగిడిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి 'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. ◆

ప్రజాశక్తి తొలి సంపాదకుడు

మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావుగారు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935–36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్‌లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావుగారు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు. ◆

చదవండి!
చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి
చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప.
ఫోన్ : 08562 - 295623

ప్రజాసేవే పరమావధి

సేవ కోసమే రాజకీయ వేదిక

ప్రజా బలం నావెంటే

జనసేన సిద్ధాంతాలు ఆకర్షించాయి

త్వరలోనే పార్టీలో చేరిక

ఎల్లటూరు శ్రీనివాసరాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మానవసేవే మాధవ సేవగా భావించి సేవే పరమావధిగా ముందుకెళ్తున్నానని ఎల్లటూరు శ్రీనివాసరాజు తెలియజేశారు. డిఆర్‌డిఎలో రాష్ట్రస్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తూ ఎందరో పేద, మధ్యతరగతి వారికి సహాయ సహకారాలు అందించి మనసున్న మారాజు అనిపించుకున్న ఆయన ప్రజా సేవ కోసం నాలుగేళ్ల ముందే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్లటూరు శ్రీనివాసరాజు పలు విషయాలు తెలియజేశారు.

తన విధి నిర్వహణలో కూటికి, గూడుకి అలమటిస్తున్న ప్రజలను చూశానని, వారికోసం ఏదైనా చేయాలన్న ఆలోచనతో రాజకీయ రంగాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. నిస్వార్థంగా సేవలందించేందుకే తాను రాజకీయ అరంగేట్రం చేశానని తెలిపారు. అధికారం అనేది తన దష్టిలో కేవలం సేవ చేసేందుకు ఒక వేదిక మాత్రమేనని అన్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగిగా తనకు ఆర్థిక స్థోమత, సమాజంలో గౌరవం మెండుగానే ఉన్నా పూర్తిస్థాయి సంతప్తినివ్వలేదని చెప్పారు. జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.. ఉద్యోగరీత్యా పలువురితో సత్సంబంధాలు, స్థానికుడు కావడం చేత నియోజకవర్గంలో బంధు బలం, అన్ని వర్గాల ప్రజల అభిమానం తనకు సంపూర్ణంగా ఉన్నాయని అన్నారు. ఏ గ్రామంలోనైనా ఆలయం నిర్మించినా విరాళాలు అందించడం, పేదలకు భోజన వసతి కల్పించడంతో పాటు అవసరమైన వారికి తన శక్తి మేర సహాయ సహకారాలు అందించడం తనకు ఆత్మ సంతప్తినిస్తుందని పేర్కొన్నారు. కష్టాలలో ఉన్నవారికి చేయూతనివ్వడం మానవ ధర్మమని తనదైన శైలిలో వివరించారు.

పవన్ కళ్యాణ్ కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఎల్లటూరు శ్రీనివాసరాజు

హోమియోపతి మందులకు విరాళం అందజేస్తున్న శ్రీనివాసరాజు

జనసేన సిద్ధాంతాలు ఆకర్షించాయి

జనసేన పార్టీ సిద్ధాంతాలు తనను ఆకర్షించాయని, జనసేన ను వేదిక చేసుకుని ప్రజాసేవ చేసేందుకు త్వరలోనే భారీ జన సందోహంతో పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిసి అన్ని విషయాలు చర్చించానని చెప్పారు. పవన్ కల్యాణ్ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. తనకు అవకాశం ఇస్తే అధినేత ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ నియోజకవర్గంలో జనసేన జెండాను ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా శ్రేయస్సే లక్ష్యం... ప్రజా సేవే ముఖ్యం

- రెడ్డిమాసి రమేష్ నాయుడు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్నీ ప్రజలకు అందజేస్తూ ముందుకెళ్తున్నామని కూచివారిపల్లె పంచాయతీ వైసిపి ఇన్‌ఛార్జి రెడ్డిమాసి రమేష్‌నాయుడు పేర్కొన్నారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1999-2000 సంవత్సరంలో ఎఐఎస్ఎఫ్ నాయకులుగా విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యలపై పోరాటం చేశామని తెలిపారు. 2001-2002లో రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఛైర్మన్‌గా గెలుపొంది విద్యార్థుల పక్షాన పోరాటం చేశానని పేర్కొన్నారు. ప్రస్తుత జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి సహకారంతో 2003లో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా రాజకీయ రంగ ప్రవేశం చేశానని వివరించారు. 2006లో జరిగిన పురపాలక ఎన్నికలలో తన తల్లి రెడ్డిమాసి రాజమ్మను 12వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించుకున్నామన్నారు. అదే సమయంలో ఆకేపాటి అమర్‌నాథరెడ్డి చేపట్టిన రథయాత్రలో పాల్గొని నియోజకవర్గంలోని అన్ని మండలాలు తిరిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేశానని తెలిపారు. నాటి కాంగ్రెస్ పార్టీ నుంచి నేటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వరకు వైఎస్ కుటుంబంతోనే ఉంటూ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి అనుచర వర్గంలో కొనసాగుతూ ప్రజా శ్రేయస్సు కోసం కషి చేస్తున్నానని తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అసెంబ్లీ అభ్యర్థి మేడా మల్లికార్జునరెడ్డి, పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గెలుపు కోసం నిస్వార్థంగా పనిచేశామని తెలిపారు.. గత ఏడాది జరిగిన పంచాయతీ ఎన్నికలలో వైసిపి కూచివారిపల్లె పంచాయతీ ఇన్‌ఛార్జి హోదాలో కూచివారిపల్లి - 1 ఎంపిటిసిగా అరిగెల రమణమ్మను, సర్పంచ్ గా పూజారి మంగమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నామని చెప్పారు.. 2021 నవంబర్‌లో జరిగిన పురపాలక ఎన్నికలలో విశేష కషి చేసి తన సతీమణి రెడ్డిమాసి రాధను 12వ వార్డు కౌన్సిలర్‌గాను, పోలా శ్రీనివాసులు రెడ్డిని ఛైర్మన్ గాను అఖండ మెజారిటీతో గెలిపించుకున్నామన్నారు. పంచాయతీ అభివద్దే తన లక్ష్యమని, పదవులు కన్నా ప్రజా సేవలోనే సంతప్తి ఉంటుందని, నేటికీ ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ శ్రేయస్సు కోసమే పని చేయడం జరుగుతోందని అన్నారు. పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి సహకారంతో కూచి వారి పల్లె పంచాయతీతో పాటు పురపాలక పరిధిలోని 12వ వార్డును అభివద్ధి పథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా కషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను సచివాలయ-వాలంటీర్ వ్యవస్థ ద్వారా గుమ్మం వద్దకే చేర్చుతున్నారని అన్నారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా ప్రజల వద్దకే పాలన తెచ్చి రాష్ట్రంలో దళారీ వ్యవస్థను ప్రక్షాళన చేసిన ఘనత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. 2024లో రాష్ట్ర ప్రజలు తిరిగి జగన్మోహన్ రెడ్డికి పట్టం కడతారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని రెడ్డిమాసి రమేష్‌నాయుడు ధీమా వ్యక్తంచేశారు.

ప్రజాశక్తి దినపత్రికు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని,
విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె.శ్రీనివాసులు, ఏపిఎం,
టి.సుండుపల్లి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎం.చంద్రశేఖర్‌రాజు
విఆర్‌ఓ,
నాగిరెడ్డిపల్లి-2,
నందలూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
ప్రజాశక్తి అభిమాని
పుల్లంపేట.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు శుభాకాంక్షలు.
ప్రజాశక్తి అభిమాని
బ్రాహ్మణపల్లె, రాజంపేట.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
అన్నం నాగేంద్ర రాయల్
వైఎస్ఆర్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు,
లేబాక, నందలూరు మండలం.
అన్నం భరత్ రాయల్
సర్పంచ్,
లేబాక గ్రామ పంచాయతి,
నందలూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి హృదయాన్ని ప్రజలను పలకరించే దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గాదిరాజు శ్రీనివాసరాజు
ఆడపూరు,
నందలూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
గొల్ల సుశీల్‌కుమార్
రెవిన్యూ ఇన్‌స్పెక్టర్,
నందలూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో...
ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేకరులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
ఊటుకూరు, రాజంపేట.

గ్లోబలైజేషన్

అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార
తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన
వింత వస్తువును నేను
మనిషి స్థానంలో
వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే
వస్తువులు కొన్నాను
నేడు నేను నా స్థాయి
కోసం వస్తువులు
కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'


గురుజాడ అప్పారావు

'మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని
సాగిమొక్కుచు
మనుషులంటే రాయి
రప్పల
కన్న కనిష్టం
గాను చేస్తావేల బేలా
దేవుడెకడో దాగెనంటూ
కొండకోనల వెతుకులాడే
వేలా?
కన్ను తెరిచిన కనబడడో
మనిషి మాత్రుడి
యందులేడో
యెరిగి కోరిన కరిగి
యీడో ముక్తి?

రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

పూర్ టు రిచ్ టిడిపి నినాదం
అవకాశమిస్తే జెండా పాతుతా
నియోజకవర్గ దిశ, దశ మారుస్తా
చమర్తి జగన్ మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అధికార వైసిపి ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా నిసుగెత్తిపోయిన రాష్ట్ర ప్రజానీకం చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటోందని, దివాలా దశలో ఉన్న రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపించడానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వం అవశ్యమని టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ధరలు పెంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల నడ్డి విరుస్తున్నారని, చెత్త పై కూడా పన్ను విధించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని అన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం పెరిగి అరాచకం రాజ్యమేలుతోందని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని., జగన్‌రెడ్డి అసంబద్ధ నిర్ణయాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనాన్ని ఉద్ధరించడానికి, రాష్ట్రాన్ని జీర్ణోద్ధరణ చేసేందుకు తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారం చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి జెండా పాతడం ఖాయమని, పసుపు ప్రభంజనాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదని తెలిపారు. 2024లో అధికారం చేపట్టి 'పూర్ టు రిచ్' నినాదంతో రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి ఆర్థికంగా పురోభివద్ధి సాధించడమే లక్ష్యంగా టిడిపి అడుగులు వేస్తుందని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా తాను నడుచుకుంటూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు టిడిపి భావజాలాన్ని ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా తన వంతు కషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఆపత్కాలంలో అండగా ఉంటూ భరోసానిస్తూ కార్యకర్తలలో నూతనోత్సాహం నింపుతున్నట్లు తెలియజేశారు. అనేకమంది పేదలకు ఉచిత విద్యను అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ నియోజకవర్గ ప్రజల హదయాలలో చెరగని ముద్ర వేసుకున్న తనకు రానున్న ఎన్నికలలో అసెంబ్లీ టికెట్ ఇచ్చి అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో టిడిపి సత్తా ఏంటో చూపుతామని, తాను అధికారంలోకి వస్తే రాజంపేట నియోజకవర్గ దిశ, దశ మారుస్తానని అన్నారు. తమ అధినేత చంద్రబాబు నిర్ణయమే శిరోధార్యమని, నియోజకవర్గంలోని ప్రజలు ఎవరిని కోరుకుంటున్నారో తమ అధినేతకు స్పష్టంగా తెలుసునని అన్నారు. ఏది ఏమైనప్పటికీ తన ప్రయాణం కడదాకా టిడిపి తోనేనని తెలియజేశారు.

ప్రజాక్షేత్రంలో పర్యటిస్తున్న చమర్తి

ప్రజాశక్తి – కొన్ని జ్ఞాపకాలు

ప్రజాశక్తి ఆవిర్భావం పార్టీ చరిత్రలోనే కాదు అది ఒక సామాజిక పోరాటాన్ని సూచిస్తుంది. బడుగు వర్గాలు, పీడిత ప్రజానీకం పాల్గొనేటట్లు చేయడానికి ప్రజాశక్తి ఒక ఆయుధంగా పనిచేసింది.. కాట్రగడ్డ నారాయణరావు ప్రజాశక్తినగర్ కోసం తన భూమిని ఇచ్చినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. ఆయన ఇవ్వవలసిన అవసరం ఉందా అని అనుకున్నారు. మధ్యతరగతి కుటుంబంలో ఉండి మాజీ ఎమ్ఎల్ఏగా పేరు పొందిన వ్యక్తి ఈ భూమని ఇచ్చారు. అది కమ్యూనిస్టు భావాలకలవారిని ఒక చోట చేర్చటానికి సహాయపడింది. ఈనాడు అది విజయవాడలో ముఖ్యమైన భాగంగా తయారైంది.

మా నాయనమ్మ జైలుకు వెళ్ళడం, ఆస్తులు జప్తు చేయడం అన్నీ జరిగిపోయాయి. మమ్ములను ఇంట్లో నుండి పంపేశారు. వేలంపాట వేయాలని చూశారు. ఆమెను మధుర జైలులో ఉంచారు. కారణం లాఠీఛార్జీకి గురైన వారికి సపర్యలు చేసినందుకు. జబ్బుగా ఉన్న ఆమెను జైలులో బంధించారు. మా అత్తగారు ఆమెతోబాటు జైలులో ఉండేవారు. ఒకసారి చచ్చిపోయిందనుకుని బయటపెట్టారు. కానీ బతికిపోయింది. తొమ్మిది నెలల గర్భవతి అయిన మా తల్లిని, మమ్ములను బయటకుపంపారు. ఆమె చేతిగాజులు తీసుకొని వెళ్లారు. భర్త ఉన్నప్పుడు గాజులు తీసివేయకూడదని తెల్ల ఆఫీసరు ఆజ్ఞలతో ఇన్‌స్పెక్టర్ మా తాత గారి ఇంట్లో ఉన్నప్పుడు వచ్చి క్షమించాలని కోరారు. నేను మా పెద్దనాన్న గారింటిలో ఉండి చదువుకునే వాడిని. మా తండ్రి, అన్నదమ్ములు ఎంతో సహాయం చేశారు. ముఖ్యంగా మా పెద్దనాన్న రఘురామయ్య, ముఖ్యమంత్రిగా ఉన్న రెడ్డియార్ దగ్గరికి తీసుకొని వెళ్లారు. ఆయన మధుసూధనరావును జైలులోనే ఉండనీయండి, లేకపోతే చంపివేస్తారు. అది కేంద్రప్రభుత్వం ఆర్డరు. అప్పటి ప్రధానమంత్రి నెహ్రూ. మమ్ములను అన్ని విధాలుగా ఏకాకి చేయడానికి చూశారు. అదీ గతం.

కాట్రగడ్డ నరసయ్య
ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు

ప్రజాశక్తి వారపత్రిక గవర్నరుపేట చెట్లబజారులో మేడపైన స్థాపించినప్పుడు అందరూ అన్ని శాఖలలోని వారు పేపర్ ప్రింటింగ్ పూర్తి అవగానే పేపర్లు అన్ని ప్యాకేజి చేసి పంపేవారు. పత్రికను బజారులో అమ్మేవారు. ఆ రోజులలో విజయవాడలో సీతారామ సమాజం పేరట రౌడీయుజంతో రుబాబు చేసి కొందరు బతికేవారు. స్త్రీలను అవమానపరచడానికి ప్రయత్నించినప్పుడు రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో కర్రలు తీసుకొని దుండగుల వెంటపడేవారు. దానితో సీతారామసమాజం ముందుకు రాలేకపోయింది. తరువాత విశాలాంధ్రను మొగల్‌రాజపురం పొగాకు బ్యారన్‌లలో పొగాకు గ్రేడింగ్ షెడ్‌లలో కంపోజింగ్ చేసి ప్రింట్ చేసేవారు. బ్యారన్ల్ ఉండే చోట ఎడిటోరియల్ బోర్డు ఉండేది. ఆ తరువాత దానిని నిషేధించారు. అయితే పళనియ్యప్పన్ పాలకుల అండతో ఎంతో ఘోరంగా దాడిజరిపారు. విశాలాంధ్ర ఆస్తులు చిన్నాభిన్నం చేశారు. సీసంటైప్‌ను వారు అమ్మేవారు. బారన్ల యజమాని మధుసూధనరావును జైలులో పెట్టారు.

మళయాళీ పోలీసులు సిద్ధాంత గ్రంథాలను కుప్పగాపోసి తగులబెట్టారు. ఇది గొప్ప పని చేసినట్లుగా ఊరంతా తీరిగేవారు. ఆరోజుల్లో ఆ ప్రాంతంలో పాములు తిరిగేవి. వారు చాలా భయపడేవారు. తుపాకులతో కాల్చారు కూడా. మమ్ములను అన్ని విధాలుగా ఏకాకులను చేయడానికి చూశారు. పళనియ్యప్పన్ మనకాండ ప్రారంభించక ముందు తెలంగాణా ప్రాంతంలోని కుటుంబాలు రజాకారుల దాడులు తట్టుకోలేక మా ప్రాంతానికి వచ్చేవారు. అదే కాలంలో చాలా మంది కమ్యూనిస్టు, అభిమానులు, ప్రజానాట్యమండలి చాలా మంది మద్రాసుకు వలసపోయారు. పోలీసు నిఘా ఉండేది. మొదటినుంచి సంపాదక వర్గంలో ఉన్న బొమ్మారెడ్డి అక్కడకు వెళ్లిపోయారు. ఆరోజులలో తెలంగాణా ఉద్యమం చాలా తీవ్రంగా ఉండేది. దానికి ఆర్థిక సహాయం చేశారని నైజాం డబ్బును మార్చారని మధు సూధనరావు గారు సహకరించారని చిన్న కారణంతో ఆయనపై ఓ కన్నువేసి ఉంచారు. గాంధీగారు చనిపోయినప్పుడు స్వీట్లు పంచిన ఆర్ఎస్ఎస్ ఊరేగింపు ఏలూరు రోడ్డు మీదగా వస్తుండగా ప్రజలు కోపంతో వారిపై రెచ్చిపోయారు. అయితే హింసా కార్యక్రమం ఎక్కడ ప్రారంభిస్తారోనని భయపడి ఆపు చేయాలని ప్రయత్నించిన మధు సూదనరావును అదనుకోసం వేచి న్న పోలీ సులు ఆయనను అరెస్టు చేశారు. ఆ తరువాత తిరిగి విశాలాంధ్ర పునరుద్ధరణ జరిగింది. సిద్ధాంత విభేధాల కారణంగా బొమ్మారెడ్డి సంపాదకత్వంలో ప్రజాశక్తిని తిరిగి ప్రారంభించారు. అప్పుడు అరండల్ సత్రం ఎదురుగా మునిసిపల్ కాంప్లెక్స్ రెసిడెన్షి హోటల్ పాత భవనంలో ప్రారంభించబడింది. సుందరయ్య., మోటూరు హనుమంతరావు గార్ల పర్యవేక్షణలో పత్రిక వచ్చేది. ఆ తరువాత మ్యూజియం పక్కన ఉన్న భవనంలోకి మార్చారు. సర్క్యులేషన్ పెరగడంతో సొంత భవనం ఏర్పాటు చేయాలన్న కాంక్షతో సుంద రయ్య గారు కాట్రగడ్డ శ్రీనివాసరావు– వెంకట లక్ష్మిగార్లు ఇచ్చిన స్థలంలో భవన నిర్మాణం జరి గింది. ఆ విధంగా ప్రజారంజకంగా అభి వృద్ధి అయిన ప్రజాశక్తి తిరిగి సంపాదక వర్గం ప్రింటింగ్ చాలదు తిరిగి పాతభవనం పక్కన నిర్మించిన ప్రెస్‌ను దానిలోకి పెట్టా రు.హైదరాబాద్ ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందినప్పుడు విజయవాడ నుంచి హైదరాబాద్ తరలించబడింది. ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం మళ్లీ విజయవాడ కేంద్రంగా ముందుకు సాగుతోంది. ◆

సోషల్ మీడియా... భిన్న ధోరణలు

మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు తోడు కావడం కోసం

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణీని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచుకోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగించుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో

ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద ముఠాలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్యవాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వామ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది. ◆

అక్షర సమరమే దీక్షగా ముమ్మందుకు

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడం లోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం



ప్రజాశక్తి ప్రారంభోత్సవంలో ఇఎంఎస్ నంబూద్రిపాద్‌తో పుచ్చలపల్లి సుందరయ్య

కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిస్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది. ◆

రాములోరి సంపద ఎంతో....

ప్రజాశక్తి -రాజంపేట

భద్రాద్రిలో శ్రీరామచంద్ర ప్రభువుకు గుడికట్టించి, ఆభరణాలు చేయించి రామ దాసుగా ఖ్యాతినొందిన గోపన్న మాదిరి ఒంటి మిట్ట కోదండ రామాలయ పునరుద్ధరణ చేసి, వజ్రకిరీటాలు, బంగారు అభరణాలు, వాహ నాలు తయారు చేయించి కోట్లాది రూపాయల ఆస్తులు సేకరించి వాసుదాసుగా కీర్తినొందారు వావిలకొలను సుబ్బారావు. తెలుగు సాహి త్యంలో అనేక కీర్తిప్రతిష్టలను ఆయన సొంతం చేసుకున్నారు. శ్రీమద్‌వాల్మీకి రచించి ఒంటి మిట్ట శ్రీకోదండ రామస్వామికి అంకితమిచ్చిన సుబ్బారావుకు ఆంధ్రవాల్మీకి అనే బిరుదు వచ్చింది. ఒంటిమిట్టలోని శృంగిశైలంపై సుబ్బారావుకు గుడి నిర్మించి, విగ్రహం ఏర్పా టు చేసి నిత్యం పూజలు జరుపుతున్నారు. క్రీ.శ.1863 జనవరి 23న కడప జిల్లా జమ్మ లమడుగులో కనకాంబ, రామచంద్రరావు దంపతులకు జన్మించిన వావిలకొలను సుబ్బా రావు తన వివాహానంతరం ఘటికాచలవాసా నృసింహ కేశవా అనే శతకాన్ని రాస్తుండగా ఒకనాటి రాత్రి స్వప్నంలో సీతారాములు కనపడి ఇచ్చట నీవేమి చేయుచున్నావు. ఒంటిమిట్టకు రారాదా ఆని పిలిచారట. ఉదయాన్నే సుబ్బా రావు ఒంటి మిట్టకు బయలుదేరారు. 1906లో ఒంటిమిట్టలో, నివాసమేర్పరచున్న ఆయన తన సొంత ఆస్తిని అమ్మగా వచ్చిన 84 వేల రూపాయలను కోదండరామ సేవా సమాజానికి సమర్పించారు. అదే సమయంలో ఒంటిమిట్ట కోదండరామాలయం శిథిలా వస్థకు చేరింది. ఆ పరిస్థితుల్లో ఆంధ్ర వాల్మీకి కారణజన్ములుగా అవతరించి స్వామి ప్రేరణ తో ఒంటిమిట్టలోని వాసమేర్పచుకుని మరు గున పడిన ఈ మహా క్షేత్రాన్ని పునరుద్ధరించ డానికి అవిశ్రాంతంగా కృషిచేసి తన జీవితాన్నే ఫణంగా పెట్టారు. టెంకాయచిప్పచేత పట్టు కుని మన రాష్ట్రంతో పాటు తమిళనాడు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తూ ఒంటిమిట్ట కోదండ రామునికి ఎనలేని భవనాలు, భూ ములు, వజ్ర కిరీటాలు, బంగారు అభరణాలు సమకూర్చిన మహనీయుడు సుబ్బారావు, నాడు ఆయన సంపాదించిన ఆస్తులు నేడు కోదండ రాముడిని కోటీశ్వరునిగా నిలిపాయి. ఆయన సంపాదించి రాములోరికి అర్పించిన ఆస్తులను క్లుప్తంగా అందిస్తున్నాం.

భూములు

కడప జిల్లా బద్వేలు తాలుకా లక్క వారిపల్లె లోని సర్వే నెంబరు 86లో 3.63 ఎకరాలు, 81లోని 2.35 ఎకరాలు, రాజం పేట తాలుకా చిట్వేలి మండలం తిమ్మాయ పురం అగ్రహారంలోని సర్వే నెంబర్‌లో 0.75 ఎకారలు, రాజంపేట తాలుకాలోని జిల్లేల మడంలో సర్వే నెంబర్ 833లో 0.10, సిద్దవటం తాలుకా ఒంటిమిట్టలోని సర్వే నెంబర్ 2088లో 22.45ఎకరాల భూములు న్నాయి. అలాగే రాజంపేట తాలుకాలోని నాగవరం సర్వేనెంబర్ 519-1లో 0.30 ఎకరాలు, 1.13 ఎకరాలు, పట్టానెంబర్ 201 సర్వే నెంబర్‌లో 159-3లో 1.63ఎకరాలు, 159-13లో ఒక ఎకరాలున్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలుకా తెలుగు రాయ వరంలో 154-1లో 0.47, 0.12, 189-9లో 0.17 ఎకరాలు, 8 ఎకరాలు, తెలుగు రాయవరంలోని సర్వే నేంబర్‌లో 132-2లో 0.62, 3.50 ఎకరాలు, గుంటూ రు జిల్లా బాపట్ల తాలుకా చెరుకుర్‌లోని 37-1 సర్వే నెంబర్‌లో 11.97 ఎకరాలు, ఒక ఎకరా , 37-2 సర్వే నెంబర్ 8 ఎకరా లు, తెనాలి తాలుకా నడిగడ్డ పాలంలోని 484-9 సర్వే నెంబర్‌లో 5.60 ఎకరాలు, వేల్‌పూర్‌లో 0.35 ఎకరాలు, నరసారావుపేట తాలుకా ఇర్లపాడులో 0.16ఎకరాల భూములు న్నాయి. అనంతపురం జిల్లా ధర్మవరంలోని 403 సర్వే నెంబర్‌లో రూ. 30 కోట్ల విలువ చేసే ఎకరా భూమి వుంది.

కబ్జాకు గురైన ఆస్తులు

ఒంటిమిట్ట కోదండ రామునికి సంబంధించి మొత్తం 194.78 ఎకరాల భూములున్నాయి. అందులో 40.47 ఎకరాల భూములను ఇళ్ల పాట్ల రూపంలో విక్రయించా రు. మారో 26 ఎకరాల దేవుని మాన్యం భూములను పనిపాటల వారు ఇనాము కింద అనుభవిస్తున్నారు. మరికొన్ని ఆలయ ఆధీనంలో వుండగా, 45.55 ఎకరాల భూముల కబ్జాకు గురయ్యాయి.

సీతా, రామ, లక్ష్మణ విగ్రహాలకు వున్న 3 బంగారుతో కూడిన వజ్ర కిరీటాలు కూడా మాయమయ్యాయి. ప్రస్తుతం వీటి స్థానంలో బంగారు పూత పూసిన రాగి కిరీటాలు బ్యాంకు లాకర్‌లో వున్నాయి. సీతమ్మతల్లికి 335 గ్రాముల బరువు కలిగిన 108 బంగారు కాసుల మాల వున్న అవి కూడా మాయమై నకిలీవి లాకర్‌లో వుంచి నట్లు సమాచారం. అలాగే సుబ్బారావు చేయిం చిన అనేక బంగారు ఆభరణాలు కూడా మా యమై నకిలీవున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు.

ఆలయానికి చెందిన వెండి, ఇత్తడి వస్తువులతో పాటు ఇతర ఫర్నీచర్ కూడా చాలా మేర గల్లంతైంది. రాములోరి పేరున అనేక ప్రాంతాలలో వున్న పలు భవనాలు కూడా ఆక్రమణకు గురి కాగా, మరికొన్ని ఆల య ఆధీనంలో లేవు. అయితే వావిలకొలను సుబ్బారావు ఎంతో శ్రమకోర్చి కష్టపడి సమకూర్చిన ఆస్తులు అనేకం పరాధీనంలో వుండటం విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని పరుల గుప్పిట్లో వున్న ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతో పాటు వజ్ర కిరీటా లు, బంగారు నగలు, భవనాలపై విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

భవనాలు

- ఒంటిమిట్టలోని శ్రీ రామకుటీరం
- శ్రీ కోదండరామాలయానికి చెందిన గ్రథాలయ భవనం
- ఒంటిమిట్టలోని వాల్మీకి ఆశ్రమం
- ఒంటిమిట్టలోని ఒక పెంకుటిళ్ళు
- ఒంటిమిట్టలోని ఒక బోదిళ్లు
- ఒంటిమిట్టలోని సిద్ద ఆశ్రమము
- మద్రాసులోని ట్రిప్లికేన్‌లో శ్రీరామమందిరం
- కడప మోచంపేటలోని రామచంద్ర భవనం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలో వాసుదాస పూజా మందిరం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలో వాల్మీకి ఆశ్రమం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలోని శ్రీరామ కుటీరం
- తెనాలి తాలుకా నడిగడ్డపాలెంలో బోదిళ్లు
- తెనాలి తాలుకా నడిగడ్డపాలెంలో వాల్మీకి ఆశ్రయం
- తిరుమలకొండపై వున్న వంగూరి సీతారామయ్య ఇల్లు

ఆంధ్రవాల్మీకి సేకరించిన ఆస్తులివే...!

బంగారు అభరణాలు

- 27 ఎర్రరాళ్ళు; 54తెల్లరాళ్ళు, ఒక నీలంరాయి, వజ్రాలతో కూడిన బంగారు వజ్ర కిరీటం
- ఏడు ఎర్రరాళ్ళు, ఒక తెల్లరాయితో కలిపి 22 తులాలతో సీతాదేవికి బంగారు వజ్ర కిరీటం
- ఏడు ఎర్రరాళ్ళు, ఒక తెల్లరాయితో కలిపి 22.50 తులాలతో లక్ష్మణునికి ఒక బంగారు వజ్ర కిరీటం
- 2/13/32 తులాల ఎర్రరాళ్ళ బంగారుతాలి
- ఒక బంగారు తాళి, బంగారు తాడు.
- 7/5/8 తులాల ఒక బంగారు స్ట్రింగ్, ఒక పెద్ద బంగారు తాళి, బంగారు బిళ్ళలు
- 13-11/16 తులాల 18 బంగారు గుల్లకంటెలు
- 18-13/16 తులాల 30 తెల్లరాళ్ల, 8 ఎర్రరాళ్ళు, ఆకుపచ్చరాయి కలిగిన ఒక హారం
- 2-7/16 తులాల ఎర్రరాళ్ల కలిగిన 2 బంగారు చైన్లు
- 3-9/13 తులాల ఒక ఎరుపు రాయి, 20 చిన్న తెల్లరాళ్ళు కలిగిన ఒక బంగారు చైను
- 2-7/8 తులాల తెల్లరాయి, 7 ముత్యాలు కలిగిన ఒక బంగారు చైను
- 28 అతుకుల ఒక బంగారు జడ, 3 పెద్ద, 3 చిన్నవి కలిగిన బంగారు కుచ్చుళ్ళు
- 91 ఆకుపచ్చ రాళ్ళు, 9 ఎర్రరాళ్ళు, ఒక పెద్దరాయితో బంగారు పూత కలిగిన ఒక ఎంబ్రాయిడెడ్ వైరమూడి
- 29 రాళ్ళ కలిగిన ఒక బంగారు పూత రాజముడి
- 21 రాళ్ల కలిగిన ఒక బంగారు పూత రాజముడి
- మూడు జతల బంగారు చెవి కమ్మలు
- ఒక బంగారు పతకము, పూజా పతకము
- చెక్కల అన్నపూర్ణమ్మ బహూకరించిన బంగారు మెడ హారం

వెండి వస్తువులు

- 4 పల్లెములు, రెండు చిన్నపల్లెములు, పెద్ద ఆర్ఘ్యపాత్ర, 2 మాస్ప్, చెంచాలు, సమరాయి, వింజామరలు, వెండిగిన్నె,వెండి పాత్ర, 4 చిన్న ఉద్ధరిణీలు, 72 తులాల మూతతో కూడిన కమండలం, వెండికూజా, గ్లాసు, మర కలిగిన మూత

ఇత్తడి వస్తువులు

- 4 పెద్ద గంగాళాలు, 2 సీసపు పల్లెములు, 3 సీసరహిత పల్లెములు, 3 వేపుడు పళ్ళెములు, ఇనుపపొయ్యి, 30 శేర్లఅండా, 20 శేర్లఅండా, చిన్నగంట, పెద్దగంట, 3 పెద్దజోడు తబలాలలు, సోమసూత్రం, ఒకటిన్నర శేరు పాత్ర, రెండున్నర పాత్ర, 2 చిన్న గంగాళాలు, 3 చిన్నజోడు తబలాలు, బ్రస్ విన్స్టోస్, ఇత్తడిపై కప్పు గిన్నెలు, 2 పాత్రలు, 2 జతల కూర గిన్నెలు

వీటితో పాటు కోదండరామస్వామి వారికి వివిధ రకాల అలంకరణ వస్తువులు అప్పట్లోనె 5 వేల రూపాయల విలువగల గ్రంథాలయ పుస్తకాలు, 21 రకాల ఫర్నీచర్‌లను సంపాదించి పెట్టారు.

ఉన్నదానితో సంతృప్తి పడడం ఉత్తమం, మనకున్న జ్ఞానం చాలని భావించడం అవివేకం - ఎస్ రాధాకృష్ణన్

ప్రకృతి నడకను అనుసరించు.. దాని రహస్యం ఓర్పే - ఎమర్సన్

సాంద్రీకరించబడిన ఆర్థికాంశాలే రాజకీయాలు - కారల్‌మార్క్స్

దేనికీ ఎన్నడూ భయపడకు అది నీ బలహీనతకు సూచిక - నెహ్రూ

విత్తనం నూతన జీవితం కోసం మరణిస్తుంది... మనిషి కూడా - జాన్‌కీట్స్

తన బలహీనతను గుర్తించలేని ఏ వ్యక్తీ కీర్తి శిఖరాలను అధిరోహించలేడు - రస్కెల్

ఒక వ్యక్తి నీకు కోపం తెప్పించగలిగాడంటే,
అతడు నీ మీద విజయం సాధించాడన్నమాట !
- ఎలిజబెత్

మన మాటల్లో చేతల్లో ఎక్కువ భాగం పనికిరానివే ఉంటాయి. వాటిని వదిలేయాలి
- మార్కస్ అరెలియస్

ప్రజాశక్తి 43వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
“ ప్రతి అక్షరం- ప్రజల పక్షం ” అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.
జి.రఘురామయ్య
జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ వీరబల్లి మండలం.
వి.మదుసూధన్‌రెడ్డి
పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్, ప్రధానోపాధ్యాయులు, వీరబల్లి మం॥
వేణుమాధవరాజు
పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్, స్కూల్ అసిస్టెంట్ ఫిజకల్, ఎడ్యుకేషన్ జడ్పీహెచ్‌ఎస్, వీరబల్లి మం॥.
జి.తిరుపతి
M.A.,B.Ed.,
మండల యూటిఎఫ్ నాయకులు, వీరబల్లి మండలం.
ఆర్.చెన్నక్రిష్ణ
ఉపాధ్యాయుడు, ఎంపియుపిస్కూల్, పెద్దమాదిగపల్లి, వీరబల్లి మం॥.
సి.భాస్కర్
జూనియర్ హిస్టరీ లెక్చరర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, జూనియర్ కాలేజ్, వీరబల్లి మం॥.
ఇ.మల్లిక
పంచాయతి సెక్రటరి, గురప్పగారిపల్లి గ్రామం, వీరబల్లి మండలం.
ఎల్. చంద్రుడు
పంచాయతి సెక్రటరి, పెద్దివీడు, వీరబల్లి మం॥, వీరబల్లి మండలం.
పి.బాలస్వామి
పంచాయతి సెక్రటరి, సానిపాయి, వీరబల్లి మండలం.
కె.రాజశేఖర్
పంచాయతి సెక్రటరి, తాటిగుంటపల్లి, వీరబల్లి మండలం.
ఎం.పెద్దయ్య
పంచాయతి సెక్రటరి, సంఘంవాండ్లపల్లి, వీరబల్లి మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజ పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నరసింహకుమార్
తహశీల్దార్, పుల్లంపేట మండలం.
ఏపి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్,
అన్నమయ్య జిల్లా ఏపి జేఏసి చైర్మన్.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ... నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు, యాజమాన్యానికి, సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
నవీన్
మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పుల్లంపేట, అన్నమయ్య జిల్లా.
సోమశేఖర్ రెడ్డి
విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, పుల్లంపేట, అన్నమయ్య జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా మండలంలోని నాయకులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఓ అభిమాని
రాజంపేట.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎం.రాజేంద్రప్రసాద్‌రెడ్డి
నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి,
నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా.